ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:/2023/87888

పాత్రికేయులు కావలెను
తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న
ప్రజా రిపబ్లిక్
తెలుగు దినపత్రికలో తెలుగు రాష్ట్రాలలో బ్యూరోలు , జిల్లా స్టాపర్లు, నియోజకవర్గ మరియు మండల స్థాయి
పాత్రికేయులు కావలెను.
ఆసక్తి గలవారు సంప్రదించండి
9948814188 9985876888

Published From Nandyal : Cerculated in Nandyal,Kurnool,Kadapa,tirupathi,Prakasam, Krishna,Guntur,Nellore and All Distircts

సంపుటి - 03 సంచిక -64 పేజీలు - 8 వెల - 03/- మంగళవారం 23 జూన్ 2026

# ఫేక్ ప్రచారాలు

## ఆర్టీజీఎస్‌పై సమిక్షలో సీఎం చంద్రబాబు హెచ్చరిక

**ఉద్యోగులు అప్రమత్తం కావాలి**

**రాష్ట్రంలో కుట్రలు పన్నే పార్టీలు**

**రాజకీయం రంగు పులుముతున్న నేతలు**

**ప్రజల సమస్యల పరిష్కారంలో మానవీయకోణం ముఖ్యం**



**అమరావతి,జూన్ 22 (రిపబ్లిక్ న్యూస్):**
రాష్ట్రంలో కుట్రలు పన్నే పార్టీలు ఉన్నాయని.. ప్రతి అంశాన్ని రాజకీయం చేసేందుకు ప్రయత్నిస్తున్నాయని సీఎం చంద్రబాబు అన్నారు. వివిధ ఘటనలకు కులమతాల రంగు పులుముతున్నారని.. వాటిని వివాదాస్పద అంశాలుగా మారుస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆర్టీజీఎస్‌పై సమిక్షలో భాగంగా సీఎం చంద్రబాబు మాట్లాడారు. ఫేక్ ప్రచారం చేస్తూ ఉద్యోగులు, అధికారులను బద్నాం చేస్తున్నారన్నారు. ప్రభుత్వాన్ని టార్గెట్ చేస్తూ దుష్ప్రచారం చేస్తున్నారని ఆక్షేపించారు. ఇలాంటి విషయాల్లో అప్రమత్తంగా ఉండాలని అధికారులకు సీఎం చంద్రబాబు సూచించారు. మానవీయ కోణంలో పీజీఆర్ఎస్ అర్జీలను పరిష్కారించాలని అధికారులను ఆదేశించారు. ఇటీవల కాలంలో మానసిక సమస్యల కారణంగా కూడా కొంతమంది నేరాలకు పాల్పడుతున్నారని చంద్రబాబు అన్నారు. డ్రగ్స్, గంజాయిలకు అలవాటు పడి తప్పుదారి పడుతున్నారని వ్యాఖ్యానించారు.**మిగతా 2లో...**

# లక్నో కోచింగ్ సెంటర్‌లో అగ్నిప్రమాదం



**15 మంది సజీవ దహనం**

**ప్రమాదంపై దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన ప్రధాని మోదీ**

**మృతుల కుటుంబాలకు రూ. 2 లక్షల పరిహారం ప్రకటన**

**సహాయక చర్యలను పర్యవేక్షిస్తున్న ఉన్నతాధికారులు**

**లక్నో : జూన్ 22 (రిపబ్లిక్ న్యూస్):**
భవిష్యత్ గురించి కలలు కంటూ ఉద్యోగ కలలను సాకారం చేసుకోవటానికి కోచింగ్ సెంటర్లలో చేరితేడఅవి ప్రాణాలు తోడెస్తున్నాయి. సరిగ్గా రెండేండ్ల కిందట ఢిల్లీలో ఓ కోచింగ్ సెంటర్ లో జల సమాధి అయిన విషయం విదితమే. తాజాగా యూపీలోనూ ఓ కోచింగ్ సెంటర్ లో జరిగిన అగ్ని ప్రమాదంలో అసువులు బాశారు. ఉత్తర్‌ప్రదేశ్ రాజధాని లక్నో లో సోమవారం భారీ అగ్నిప్రమాదం సంభవించింది. అలీగంజ్ ప్రాంతంలోని ఓ కోచింగ్ సెంటర్లో అమాంతంగా మంటలు ఎగిసిపడ్డాయి.**మిగతా 2లో...**

# టిటిడితో పాటు అన్ని దేవాలయాల్లో ప్రక్షాళన

**రెండేళ్లుగా వైదికంగా ముందుకు తీసుకెళ్లు ప్రయత్నం**

**జగన్ పాలనలో ఆయాలను భ్రష్టు పట్టించారు**

**దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి**



**అమరావతి,జూన్ 22 (రిపబ్లిక్ న్యూస్):**
దేవాలయాలు సమాజంలో భాగమని, అక్కడి కార్యక్రమాలు ప్రజల్లో భాగమని దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి తెలిపారు. టీటీడీతో పాటు అన్ని దేవాలయాలను ప్రక్షాళన చేయడంతో పాటు వైదికంగా ముందుకు తీసుకెళ్లడమే సీఎం చంద్రబాబు లక్ష్యమని మంత్రి చెప్పారు. **మిగతా 2లో...**

# సమాజ సేవకు చిరునామా

**బసవతారకం క్యాన్సర్ ఆసుపత్రి రజతోత్సవాల్లో పాల్గొన్న ఏపీ సీఎం చంద్రబాబు**

**అమరావతిలో 1000 పడకల ఆసుపత్రి ఏర్పాటును మనస్ఫూర్తిగా స్వాగతిస్తున్నట్లు ప్రకటన**

**బాలకృష్ణ నాయకత్వంలో సంస్థ 'అన్‌స్టాపబుల్'గా దూసుకెళుతోందని కొనియాడిన చంద్రబాబు**

**హైదరాబాద్‌జూన్ 22 (రిపబ్లిక్ న్యూస్):**
హైదరాబాద్‌లోని బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ ఆసుపత్రి రజతోత్సవ వేడుకల్లో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఆసుపత్రి చైర్మన్, తన బావమరిది అయిన నందమూరి బాలకృష్ణపై ప్రశంసల వర్షం కురిపించారు. "మొన్నటి వరకు సినిమాల్లోనే చప్పట్లు కొట్టించుకున్న బాలకృష్ణ, రేపటి రోజున సమాజ సేవలో ఎవరు మేటి అంటే దానికి చిరునామాగా నిలుస్తారు"**మిగతా 2లో...**




# రైల్వేమంత్రితో సీఎం భేటీ

**అపాయింట్‌మెంట్ ఇప్పించిన కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి**

**ఐఆర్‌ఎఫ్‌సీ రుణం ఇప్పించాలని విజ్ఞప్తి**

**పెండింగ్ సమస్యల పరిష్కారానికి కేంద్రమంత్రులతో వరుస భేటీలుఢఢిల్లీలో సీఎం బిజీ బిజీ**

**న్యూఢిల్లీ,జూన్ 22 (రిపబ్లిక్ న్యూస్):**
రాష్ట్రాభివృద్ధికి కేంద్రమంత్రి కిషన్‌రెడ్డే అడ్డు అని తీవ్రస్థాయిలో ఆరోపణలు చేసిన సీఎం రేవంత్‌రెడ్డి, ఢిల్లీలో ఆయనతో కలిసి కేంద్ర రైల్వేశాఖ మంత్రి అశినీ వైష్ణవ్‌తో భేటీ అయ్యారు. మెట్రోరైల్ ఫేజ్-2కు సంబంధించి ఇండియన్ రైల్వే ఫైనాన్స్ కార్పొరేషన్ (ఐఆర్‌ఎఫ్‌సీ) రుణాన్ని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డే అడ్డుకుంటున్నారని సచివాలయంలో మంత్రులతో కలిసి మీడియా సమావేశం నిర్వహించి ఫైర్ అయిన సీఎం సోమవారం అదే కేంద్రమంత్రి **మిగతా 2లో...**



# జనసేన బలోపేతం లక్ష్యంగా కీలక నిర్ణయం

**సమాచార సేకరణకు పరిశీలకుల నియామకం**






# చర్చలు సానుకూలం

**ముగిసిన ఉన్నత స్థాయి సమావేశం**

**తుది ఒప్పందం కోసం కార్యాచరణ ప్రణాళిక**

**లెబనాన్‌లో ఘర్షణల నివారణకు సెల్ ఏర్పాటు**

**సాంకేతిక అంశాలపై సంప్రదింపులు ప్రారంభం**

**న్యూఢిల్లీ,జూన్ 22 (రిపబ్లిక్ న్యూస్):**
మధ్యప్రాచ్యంలో యుద్ధానికి ముగింపు పలికేందుకు అమెరికా, ఇరాన్ మధ్య స్విట్జర్లాండ్‌లోని బర్గెన్‌స్టాక్‌లో ఆదివారం ప్రారంభమైన ఉన్నత స్థాయి చర్చలు సోమవారం ఉదయం ముగిశాయి. ఈ వారంలో సాంకేతిక స్థాయి చర్చలను కొనసాగించాలని ఇరు దేశాలు నిర్ణయించాయి. లెబనాన్‌లో జరుగుతున్న పోరును నివారించడానికి ఓ విభాగాన్ని ఏర్పాటు చేసేందుకు కూడా అంగీకారం కుదిరింది.**మిగతా 2లో...**

# 2.4 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా ఎపి

**ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాల సృష్టే ధ్యేయంగా కృషి**

**ఎపి రూపురేఖలు మార్చేలా చంద్రబాబు వేగంగా అడుగులు**

**ఢిల్లీ సదస్సులో మంత్రి లోకేశ్ వెల్లడి**

**న్యూఢిల్లీ,జూన్ 22 (రిపబ్లిక్ న్యూస్):**
2047 నాటికి ఆంధ్రప్రదేశ్‌ను 2.4 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మార్చడమే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడి ప్రధాన విజన్ అని లోకేష్ వెల్లడించారు. ఈ లక్ష్యాన్ని సాధించేందుకు ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాల సృష్టే ధ్యేయంగా ప్రభుత్వం అహర్నిశలూ శ్రమిస్తోందని చెప్పారు. ఢిల్లీ వేదికగా జరిగిన 'రిపబ్లిక్ టీవీ సమిట్ 2026'లో ఆంధప్రదేశ్ ఐటీ,**మిగతా 2లో...**



# నీటి వాటాపై రాజీపడే ప్రసక్తే లేదు

**: ఆర్డీఎస్, తుంగభద్ర జలాలపై ఉత్తమ్ కుమార్ రెడ్డి**

**నీటిపారుదల శాఖ ఉన్నతాధికారులతో ఉత్తమ్ సమీక్ష**

**జలవివాదాలపై సమగ్ర నివేదిక సిద్ధం చేయాలని ఆదేశాలు**

**హైదరాబాద్‌జూన్ 22 (రిపబ్లిక్ న్యూస్):**
తెలంగాణ నీటి హక్కుల పరిరక్షణే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం అంతరాష్ట్ర జల వివాదాలపై ఫోకస్ పెట్టింది. సచివాలయంలో నీటిపారుదల శాఖ ఉన్నతస్థాయి అధికారులతో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఈరోజు అత్యవసర సమీక్షా సమావేశం నిర్వహించారు.**మిగతా 2లో...**



# లక్నో కోచింగ్ సెంటర్‌లో అగ్నిప్రమాదం

**మొదటిపేజీ తరువాయి**

మూడు అంతస్తుల వాణిజ్య భవనంలో ప్రమాదవశాత్తు మంటలు చెలరేగాయి. రెప్పపాటులో మంటలు వేగంగా వ్యాపించి అదే భవనంలోని రెండో అంతస్తులో ఉన్న కోచింగ్ సెంటర్, గేమింగ్ జోన్, సాఫ్ట్వేర్ ఆఫీసులను చుట్టుముట్టాయి. మంటల్లో చిక్కుకుని కోచింగ్ సెంటర్‌లోని పలువురు సజీవదహనం అయ్యారు. తీవ్ర భయాందోళనకు గురైన విద్యార్థులు ప్రాణభయంతో పరుగులు తీశారు. అయితే ఈ అగ్ని ప్రమాదంలో మొదట 8 మంది మృతి చెందగా, ఇప్పుడు ఆ సంఖ్య 15కు పెరిగింది. ఇద్దరు చిన్నారులతో సహా ఏడుగురు గాయపడ్డారు. ప్రస్తుతం వారిని ఆస్ప త్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. కాగా మంటలు నుంచి తప్పించుకునేందుకు భవనంలోపల ఉన్న విద్యార్థులు కిందకు దూకేసిన దృశ్యాలు స్థానికులను భయాందోళనలకు గురిచేశాయి. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది, పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. ఏకంగా 14 ఫైర్ ఇంజిన్లు, ఒక హైడ్రాలిక్ ప్లాట్‌ఫారమ్ వాహనంతో మంటలను ఆర్పివేశారు. భవనం లోపల దట్టమైన పొగ కమ్ముకోవడంతో సహాయక చర్యలకు తీవ్ర ఆటంకం కలిగింది. ఈ క్రమంలో పక్కనే ఉన్న మరో భవనం గోడను పగలగొట్టి లోపలికి ప్రవేశించారు. యూపీ ఉపముఖ్యమంత్రి బ్రిజేశ్ పాఠక్ హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. కొందరు విద్యార్థులను సురక్షితంగా బయటకు తీసుకొచ్చామని చెప్పారు. రెస్క్యూ సిబ్బంది ప్రతి గదిని, బాత్రూమ్‌లను క్షుణ్ణంగా తనిఖీ చేస్తున్నారని తెలిపారు.

### ప్రత్యక్ష సాక్షులు ఏం చెప్పారు?

వాణిజ్య భవనంలో మొదట మూడో అంతస్తులో మంటలు అంటుకున్నాయి. అయితే చూస్తుండగానే అవి ఆఫీస్ మొత్తాన్ని చుట్టుముట్టాయని స్థానికులు చెబుతున్నారు. ప్రమాదం జరిగిన సమయంలో కార్యాలయంలో 20 నుంచి 30 మందికి పైగా ఉండొచ్చని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మంటలు ఒక్కసారిగా వ్యాపించడంతో అక్కడ ఒక్కసారిగా తొక్కిసలాట, గందరగోళం ఏర్పడింది. భవనంలో పనిచేస్తున్న వారు, ఇతరులు తమ ప్రాణాలను రక్షించుకోవడానికి అటూఇటూ పరుగులు తీశారు. బయటకు రావడానికి ఎలాంటి దారులు కనిపించక పోవడంతో, పక్కనే వేలాడుతున్న ఒక వైర్ను పట్టుకొని కిందకు దూకడం ప్రారంభించారు. ఈ క్రమంలో ఒక యువతి సహా ఇద్దరు వ్యక్తులు తీవ్రంగా గాయపడ్డారు. ఈ ఘటనపై ప్రధాని మోడీ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతులు కుటుంబాలకు రూ.2 లక్షల రూపాయల ఎక్స్‌గ్రేషియాను ప్రధాని కార్యాలయం ప్రకటించింది. క్షతగాత్రులకు రూ. 50వేలు ఇవ్వనున్నట్టు పేర్కొంది. భవనంలో ఎంతమంది చిక్కుకున్నారు? ప్రమాదానికి గల కచ్చితమైన కారణాలు ఏంటనే దానిపై ఇంకా స్పష్టత రావాల్సి ఉంది. ప్రస్తుతం సహాయక చర్యలు ముమ్మరంగా కొనసాగుతున్నాయి.

### ప్రమాదంపై విచారణకు యోగి ఆదేశం

మరోవైపు యూపీ రాజధానిలో అగ్నిప్రమాదం సంభవించిన వెంటనే, సీఎం యోగి ఆదిత్యనాథ్ అలీగఢ్ పర్యటనను మధ్యలోనే ముగించుకొని లక్నోకు తెరిగి వచ్చారు. ఈ ఘటనలో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలకు తన సంతాపాన్ని తెలియజేశారు. ఘటనా స్థలానికి చేరుకొని నివేదిక సమర్పించాలని డీజీపీ, హోంశాఖకు చెందిన అదనపు ప్రధాన కార్యదర్శిని ఆదేశించారు.

# 2.4 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా ఎపి

**మొదటిపేజీ తరువాయి**

ఎలక్ట్రానిక్స్, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ పాల్గొని రాష్ట్ర అభివృద్ధి, భవిష్యత్తు ప్రణాళికలపై కీలక వ్యాఖ్యలు చేశారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం రాష్ట్ర రూపురేఖలను మార్చేందుకు అత్యంత వేగంగా అడుగులు వేస్తోందని ఆయన స్పష్టం చేశారు. పెట్టుబడులను ఆకర్షించడంలో దేశంలోని ఇతర రాష్ట్రాలకు ఏపీ ఫార్ములాను అందిస్తోందని పేర్కొన్నారు. మా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అత్యంత వేగంగా పనులు పూర్తి కావాలని కోరుకునే ఒక ’స్పీడ్ బాస్’. ఆయన వేగానికి తగ్గట్టుగానే యంత్రాంగం పనిచేస్తోంది. ప్రస్తుతం దేశంలోకి వస్తున్న మొత్తం విదేశీ పెట్టుబడులలో 25 శాతం వాటా ఒక్క ఆంధ్రప్రదేశ్‌కే వస్తుండటం మా ప్రభుత్వ సమర్థతకు నిదర్శనం’ అని లోకేష్ గర్వంగా ప్రకటించారు. రాష్ట్రంలో పారిశ్రామిక అనుమతులు, భూ కేటాయింపులు ఎంత వేగంగా జరుగుతున్నాయో వివరించడానికి మంత్రి కొన్ని ఉదాహరణలను ప్రస్తావించారు. కేంద్ర ప్రభుత్వ ప్రతిష్టాత్మక రక్షణ ప్రాజెక్ట్ కోసం కేవలం 37 రోజుల్లోనే 600 ఎకరాల భూమిని సేకరించి అప్పగించాం.గూగుల్ డేటా సెంటర్ ప్రాజెక్ట్‌ను కేవలం 13 నెలల రికార్డు కాలంలోనే పట్టాలెక్కించి ప్రభుత్వ స్పీడ్‌ను నిరూపించాం. రాష్ట్ర రాజధాని అమరావతి నిర్మాణంపై లోకేష్ ప్రత్యేకంగా మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం ఇచ్చే నిధులు కేవలం ప్రారంభం మాత్రమేనని, అమరావతి ఒక ’సెల్ఫ్-ఫైనాన్సింగ్ ప్రాజెక్ట్’ అని స్పష్టం చేశారు. ప్రస్తుతం రూ. 60,000 కోట్ల నిధుల సమీకరణతో అమరావతిని ప్రపంచస్థాయి నగరంగా నిర్మిస్తున్నట్లు తెలిపారు. ప్రధాని నరేంద్ర మోదీకి ఇచ్చిన మాట ప్రకారం.. 2028 నాటికల్లా అమరావతి కోర్ క్యాపిటల్ భవనాలను సిద్ధం చేస్తామని హామీ ఇచ్చారు. ఢిల్లీ రాజకీయాల్లో ఏపీ ప్రాధాన్యతను ప్రస్తావిస్తూ.. ప్రస్తుత కేంద్ర ప్రభుత్వ కూటమిలో ఏపీ నుంచి ఎక్కువ మంది ఎంపీలు ఉండటం వల్ల దేశ రాజధానిలో మన రాష్ట్ర గొంతు ఎంతో బలంగా వినబడుతోందని అన్నారు. రాష్ట్ర సమగ్రాభివృద్ధి కోసం ఆంధ్రప్రదేశ్‌ను మూడు ప్రధాన ఆర్థిక హబ్‌లుగా తీర్చిదిద్దుతున్నట్లు మంత్రి లోకేష్ వివరించారు. విశాఖపట్నం ఐటీ హబ్‌గా, అమరావతి నాలెడ్జ్ హబ్ గా, రాయలసీమ మాన్యుఫ్యాక్చరింగ్ హబ్‌గా మారబోతున్నాయని అన్నారు. రాజకీయాల్లో మార్పుల గురించి మాట్లాడుతూ, తెలుగుదేశం పార్టీలో స్పష్టమైన ’జనరేషన్ షిఫ్ట్’ కనిపిస్తోందని లోకేష్ అన్నారు. తాము యువతకు పెద్దపీట వేస్తున్నామని, ప్రస్తుత కూటమి ప్రభుత్వంలో 50 శాతం మంది తొలిసారి ఎమ్మెల్యేలుగా ఎన్నికైన వారేనని మంత్రి నారా లోకేష్ ఈ సందర్భంగా గుర్తుచేశారు.

# సమాజ సేవకు చిరునామా

**మొదటిపేజీ తరువాయి**

అని చంద్రబాబు అన్నారు. ఈ కార్యక్రమానికి మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు, కేంద్ర మంత్రులు అనుప్రియ పటేల్, పెమ్మసాని చంద్రశేఖర్, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ఆరోగ్య శాఖ మంత్రులు దామోదర రాజనర్సింహ, సత్యకుమార్ యాదవ్ హాజరయ్యారు.

ఆసుపత్రి ఏర్పాటు వెనుక ఉన్న నేపథ్యాన్ని, తన అత్తగారైన బసవతారకం గారు క్యాన్సర్‌తో పడిన బాధను చంద్రబాబు భావోద్వేగంతో గుర్తుచేసుకున్నారు. ఆ రోజుల్లో క్యాన్సర్‌ను ‘రాచపుండు‘ అనేవారని, సరైన వైద్య సదుపాయాలు లేక ఆమె ఎంతో వేదన అనుభవించారని తెలిపారు. ఆమె మరణం తర్వాత ఎన్టీఆర్ గారు తీవ్రమైన వేదనకు గురయ్యారని, పేదలకు శాశ్వతంగా ఒక మంచి ఆసుపత్రి కట్టాలనే ఆయన ఆలోచనే ఈ సంస్థకు పునాది వేసిందని వివరించారు.

ఆనాడు ఎన్టీఆర్ గారు ప్రభుత్వం తరపున భూమి కేటాయించినప్పటికీ, 1989లో ప్రభుత్వం మారడంతో ఆసుపత్రి నిర్మాణం ముందుకు సాగలేదని, మళ్లీ 1996-97 వరకు దానిపై దృష్టి పెట్టలేకపోయామని తెలిపారు. దివంగత కోడెల శివప్రసాదరావు, ఎన్ఆర్ఐల సహకారంతో ఈ ప్రాజెక్టును మళ్లీ పట్టాలెక్కించామన్నారు.

“తండ్రి ఒక మొక్క నాటితే, కొడుకుగా బాలకృష్ణ బాధ్యత తీసుకుని దాన్ని ఒక మహా కల్పవృక్షంగా మార్చిన ఘనత ఆయనకే దక్కుతుంది“ అని చంద్రబాబు కొనియాడారు. ఒకానొక దశలో సంస్థ మనుగడపైనే అనుమానాలు వచ్చినప్పుడు, 15 ఏళ్ల క్రితం బాలకృష్ణకు బాధ్యతలు అప్పగించామని, అప్పటి నుంచి ఈ వ్యవస్థను ‘అన్‌స్టాపబుల్‘గా ముందుకు నడిపిస్తున్నారని ప్రశంసించారు. సినిమాల్లో ఎవర్ గ్రీన్ హీరోగా, హిందూపురం ఎమ్మెల్యేగా తీరిక లేకుండా ఉన్నప్పటికీ, క్యాన్సర్ రోగుల పట్ల ఆయన చూపే కరుణ, సేవ చేయాలన్న తపనే ఈ సంస్థను ఈ స్థాయికి తీసుకొచ్చిందని అన్నారు.

ప్రారంభంలో 100 పడకలతో మొదలైన ఆసుపత్రి, నేడు 650 పడకల స్థాయికి పెరిగిందని, 250 మందికి పైగా నిపుణులైన వైద్యులతో సేవలందిస్తోందని చంద్రబాబు వివరించారు. ఏటా 3 లక్షల మందికి పైగా ఔట్ పేషెంట్లకు, 90 వేల మంది ఇన్ పేషెంట్లకు సేవలు అందిస్తూ, సంవత్సరానికి 8,000 ఆపరేషన్లు చేయడం గొప్ప విషయమన్నారు. అమరావతిలో 1000 పడకల ఆసుపత్రిని ఏర్పాటు చేసేందుకు బాలకృష్ణ, యాజమాన్యం ముందుకు రావడం అభినందనీయమని, దాన్ని మనస్ఫూర్తిగా స్వాగతిస్తున్నానని ప్రకటించారు.

ప్రభుత్వాలు మాత్రమే ప్రజారోగ్యాన్ని కాపాడలేవని, లాభాపేక్షతో నడిచే ప్రైవేటు ఆసుపత్రుల మధ్య, బసవతారకం వంటి లాభాపేక్ష లేని సంస్థలు (నాన్ ప్రాఫిట్ ఆర్గనైజేషన్స్) మరిన్ని రావాల్సిన అవసరం ఉందని చంద్రబాబు అభిప్రాయపడ్డారు. తల్లి పేరుతో బాలకృష్ణ, తండ్రి పేరుతో భువనేశ్వరి (ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్) సేవా కార్యక్రమాలు చేయడం ఎన్టీఆర్ కుటుంబం యొక్క విశిష్టత అని పేర్కొన్నారు. డబ్బు సంపాదించే అవకాశాలున్నా, పేదలకు సేవ చేయడంలోనే వారు ఆనందాన్ని వెతుక్కుంటున్నారని అన్నారు. బాలకృష్ణ నాయకత్వంలో రాబోయే 25 ఏళ్లలో బసవతారకం దేశంలోనే నంబర్ వన్ నాన్-ప్రాఫిట్ సంస్థగా ఎదుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. మంచి పనికి విరాళాలు ఇవ్వాలనుకునే వారికి ఇది ఉత్తమ వేదిక అని సూచిస్తూ, 50వ వార్షికోత్సవాన్ని కూడా ఘనంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు.

# రైల్వేమంత్రితో సీఎం భేటీ

**మొదటిపేజీ తరువాయి**

కిషన్‌రెడ్డితో కలిసి అదే ఐఆర్ఎఫ్‌సీ రుణాన్ని త్వరగా మంజూరు చేయాలని రైల్వేమంత్రిని కోరారు. హైదరాబాద్ మెట్రో రైలు ఫేజ్-2 అనుమతులపై చర్చించారు. రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న రైల్వే ప్రాజెక్టులపై ఓ వినతిపత్రాన్ని సమర్పించారు. రైల్వేమంత్రితో అపాయింట్‌మెంట్‌ను కేంద్రమంత్రి కిషన్‌రెడ్డే ఇప్పించారని సమాచారం. ఇటీవలి కాలంలో సీఎం కేంద్రమంత్రి కిషన్‌రెడ్డిపై తీవ్రస్థాయిలో విరుచుకుపడుతున్న విషయం తెలిసిందే. అభివృద్ధి పేరుతో బీజేపీపై సీఎం చేస్తున్న విమర్శలు, రాష్ట్రంలో ఆపార్టీకి రెండోస్థానం కల్పించడం కోసమేననే రాజకీయ విశ్లేషణలు వినిపిస్తున్న సమయంలో ఢిల్లీలో కిషన్‌రెడ్డి, సీఎం కలిసి రైల్వే మంత్రిని కలవడం చర్చనీయాంశంగా మారింది. దీనివల్ల ఈ సమావేశానికి ప్రాధాన్యత ఏర్పడింది.

హైదరాబాద్‌లోని కంటోన్మెంట్ భూముల్ని రాష్ట ప్రభుత్వానికి బదలాయిస్తూ రక్షణ శాఖ నిర్ణయం తీసుకున్న నేపథ్యంలో సీఎం రేవంత్‌రెడ్డి కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్‌తో ప్రత్యేకంగా భేటీ అయ్యారు. సోమవారం ఢిల్లీలోని రక్షణ శాఖ కార్యాలయం కర్తవ్య భవన్‌లో ఆయన్ని కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా సీఎం ఇండియన్ ఎయిర్ ఫోర్స్(ఐఏఎఫ్) ఆధ్వర్యంలో నిర్మించనున్న ఆదిలాబాద్ ఎయిర్‌పోర్ట్‌ను అన్ని వసతులతో అభివృద్ధి చేయాలని కేంద్రమంత్రికి విజ్ఞప్తి చేశారు. అలాగే దేవరకద్రలో డీఆర్ డీవో ప్రాజెక్ట్ తో పాటు రాష్ట్రానికి సంబంధించిన పలు అభివృద్ధి కార్యక్రమాలు, పెండింగ్ అంశాలపై చర్చించారు. ఈ సమావేశంలో రాష్ట్ర ఆర్ అండ్ బీ స్పెషల్ సెక్రెటరీ వికాస్‌రాజ్, సీఎం ప్రిన్సిపల్ సెక్రెటరీ కే.ఎస్.శ్రీనివాసరాజు, సీఎం సెక్రెటరీ మాణిక్ రాజ్, స్పెషల్ సెక్రటరీ కోఆర్డినేషన్ అద్వైత్ కుమార్ సింగ్ పాల్గొన్నారు. తొలుత రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మూసీ రివర్ డెవలప్మెంట్ లో భాగమైన ‘గాంధీ సరోవర్’ ప్రాజెక్టుకు రక్షణ శాఖ భూములు బదలాయించినందుకు ప్రత్యేకంగా సీఎం రేవంత్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. భారత వాయుసేన టెర్మినల్‌తో పాటు ప్రయాణికుల సౌకర్యార్థం నిర్మించనున్న పౌర విమానయాన శాఖకు చెందిన టెర్మినల్ బిల్డింగ్‌తో పాటుగా కార్గో, ఎంఆర్‌వో (ఎంఆర్వో), హ్యాంగర్ సౌకర్యాలను పెద్ద ఎత్తున ఏర్పాటు చేసేందుకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఇటీవల మధ్య ఆసియాలో చోటుచేసుకున్న పరిణామాల నేపథ్యంలో ప్రపంచ ప్రసిద్ధిగాంచిన ఎయిర్‌లైన్స్ తమ హ్యాంగర్స్‌ను ఏర్పాటు చేసుకోవడానికి సరైన ప్రదేశాలను అన్వేషిస్తున్నాయన్నాయని కేంద్ర మంత్రికి గుర్తు చేశారు. ఈ విషయంలో ఆదిలాబాద్ ఎయిర్‌పోర్ట్ హ్యాంగర్ ఏర్పాటుకు అత్యంత అనుకూలమైందన్నారు. ఆ దిశగా అభివృద్ధి చేయాలని రక్షణ శాఖ మంత్రికి సీఎం కోరారు. అలాగేడ తమ కీలకమైన ప్రాజెక్టు ఏర్పాటుకు డీఆర్‌డీవో/డీఆర్‌డీఎల్ మహబూబ్‌నగర్ జిల్లా దేవరకద్ర సమీప ప్రదేశాన్ని ఎంపిక చేసుకున్నందున ఆ ప్రాజెక్ట్‌ను త్వరగా మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు.

# జనసేన బలోపేతం లక్ష్యంగా కీలక నిర్ణయం

## సమాచార సేకరణకు పరిశీలకుల నియామకం

**అమరావతి,జూన్ 22 (రిపబ్లిక్ న్యూస్):**

జనసేన పార్టీ సంస్థాగత నిర్మాణాన్ని మరింత బలోపేతం చేసే దిశగా పార్టీ అధ్యక్షుడు పవన్ కల్యాణ్ కీలక నిర్ణయం తీసుకున్నారు. పార్టీ పదవుల కోసం దరఖాస్తుల స్వీకరణ, నాయకుల అభిప్రాయాల సేకరణ కోసం 25 పార్లమెంట్ నియోజకవర్గాలకు సమాచార సేకరణ కమిటీ పరిశీలకులను నియమించారు. పార్టీ అభివృద్ధి కోసం కృషి చేసిన నాయకులు, జనసైనికులు, వీర మహిళల నుంచి దరఖాస్తులను స్వీకరించేందుకు ఈ కమిటీలు పనిచేయనున్నాయి. పార్టీలో ఏ స్థాయి బాధ్యతలు చేపట్టాలనుకుంటున్నారో దరఖాస్తుదారుల అభిప్రాయాలను కూడా సేకరించనున్నాయి. ప్రతి పరిశీలకుడికి ముగ్గురు సీనియర్ నాయకులు, ముగ్గురు సాధకులు, 21 మంది సమన్వయకర్తలు సహకరించనున్నారు. సేకరించిన దరఖాస్తులను పార్టీ కేంద్ర కార్యాలయానికి పంపించనుండగా, వాటిని పార్టీ అధ్యక్షుడు పవన్ కల్యాణ్ స్వయంగా పరిశీలించనున్నారు. తుది నిర్ణయం పార్టీ అధ్యక్షుడిదేనని జనసేన స్పష్టం చేసింది. ఈ నెల 29వ తేదీ నుంచి సమాచార సేకరణ ప్రక్రియ ప్రారంభం కానుంది. పార్లమెంట్ నియోజకవర్గాల వారీగా ప్రత్యేక సమావేశాలు నిర్వహించి దరఖాస్తులను స్వీకరించనున్నారు. పార్టీ నిర్మాణాన్ని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేయడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని పార్టీ వర్గాలు వెల్లడించాయి. ఇప్పటికే శ్రీకాకుళం నుంచి అనంతపురం వరకు ఉన్న 25 పార్లమెంట్ నియోజకవర్గాలకు సీనియర్ నేతలను పరిశీలకులుగా నియమించారు. వీరు స్థానిక స్థాయిలో పార్టీ కార్యకర్తల అభిప్రాయాలను సేకరించి కేంద్ర నాయకత్వానికి నివేదిక సమర్పించనున్నారు. ఈ నియామకాలతో పార్టీ క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం అవుతుందని జనసేన వర్గాలు భావిస్తున్నాయి.

# చర్చలు సానుకూలం

**మొదటిపేజీ తరువాయి**

ఈ మేరకు మధ్యవర్తిత్వ దేశాలైన పాకిస్తాన్, ఖతార్ విదేశాంగ శాఖలు ఓ ప్రకటనను విడుదల చేశాయి. అరవై రోజులలో తుది ఒప్పందం కుదుర్చుకోవడానికి వీలుగా ఓ కార్యాచరణ ప్రణాళికను రూపొందించడం జరిగిందని ఆ ప్రకటన తెలియజేసింది. సంప్రదింపులు సానుకూలంగా, నిర్మాణాత్మకంగా జరిగాయని వివరించింది. చర్చలలో ఇరాన్, అమెరికా ప్రతినిధి బృందాలతో పాటు పాకిస్తాన్, ఖతార్ నేతలు కూడా పాల్గొన్నారు. చర్చల అనంతరం ఆయా దేశాల ప్రతినిధి బృందాలు స్విట్జర్లాండ్ నుంచి తిరుగుముఖం పట్టాయి. సాంకేతిక, నిపుణుల స్థాయి బృందాలు చర్చల ప్రక్రియను కొనసాగిస్తున్నాయి.ఆదివారం జరిగిన చర్చలలో చోటుచేసుకున్న కీలక పరిణామం ఏమిటంటే రాజకీయ పర్యవేక్షణతో కూడిన ఉన్నత స్థాయి కమిటీని ఏర్పాటు చేయడం. ఇరాన్ అణు కార్యక్రమం, అమెరికా ఆంక్షలు, వివాదాల పరిష్కారం వంటి అంశాలపై తదుపరి సాంకేతిక చర్చలను తక్షణమే ప్రారంభించడానికి ఈ కమిటీ పునాది వేస్తుంది. లెబనాన్‌లో ఘర్షణల నివారణ కోసం ఓ విభాగాన్ని ఏర్పాటు చేయాలని తీసుకున్న నిర్ణయం కూడా కీలకమైనదే. లెబనాన్‌లో ఘర్షణలను నివారించే విషయంలో ఈ సమావేశం మంచి పురోగతి సాధించిందని ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాగ్చీ సామాజిక మాధ్యమ వేదిక ఎక్స్‌లో తెలియజేశారు. ఇరాన్ చమురుపై విధించిన ఆంక్షలను అమెరికా ఎత్తివేసిందని, స్తంభింపజేసిన కొన్ని ఆస్తులను విడుదల చేసిందని చెప్పారు. ఇరాన్ పునర్నిర్మాణం-అభివృద్ధి ప్రణాళిక కూడా మొదలైందని అన్నారు. కాగా హార్ముజ్ జలసంధి కోసం ‘లైన్ ఆఫ్ కమ్యూనికేషన్’ను ఏర్పాటు చేయడం జరిగిందని మధ్యవర్తులు తెలిపారు. రానున్న చర్చలలో భాగంగా దక్షిణ లెబనాన్‌లోని చిన్న చిన్న ఆక్రమిత ప్రాంతాల నుంచి వైదొలిగే విషయంపై ప్రకటన చేయాలని ఇజ్రాయిల్ భావిస్తోందని తెలుస్తోంది.

# ఫేక్ ప్రచారాలు

**మొదటిపేజీ తరువాయి**

2019లో జరిగిన కొన్ని నేరాలను ఇప్పుడు ట్రేస్ చేసి పట్టుకుంటున్నారని, శిక్షలు కూడా పడుతున్నాయని చెప్పారు. ఇలాంటివి ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన అవసరముందన్నారు. తప్పుచేసిన వాడు ఎప్పుడూ తప్పించుకోలేడని హెచ్చరించారు. డిసెంబర్ నెలలో క్వాంటం కంప్యూటర్ లాంచ్ చేసేలోపు క్వాంటం పార్కు, సెమీ కండక్టర్ల పార్కు ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. సమస్య పరిష్కారం కోసం అధికారులు, ఉద్యోగుల వద్దకు వచ్చే పౌరులతో సౌమ్యంగా వ్యవహరించాలన్నారు.పీజీఆర్ఎస్ అర్జీలను మానవీయ కోణంలో పరిష్కరించాలని అధికారులకు సీఎం చంద్రబాబు నాయుడు సూచించారు. అర్జీదారుల స్థానంలో ఉండి ఫిర్యాదులను పరిష్కరించే దిశగా దృష్టి సారించాలని ఆదేశించారు. ఉద్యోగులు, అధికారులు సాఫ్ట్ స్కిల్స్ అలవరచుకోవాలన్నారు. వినూత్న ఆలోచనలతో పని చేసే విధంగా ప్రోత్సహిస్తామన్నారు. పనితీరు ఆధారంగానే బాధ్యతలు అప్పగిస్తామని స్పష్టం చేశారు. ప్రజలతో వ్యవహరించే సమయంలో సౌమ్యంగా, మర్యాదపూర్వకంగా ఉండాలని సూచించారు. దీనివల్ల పాలనపై ప్రజల్లో విశ్వాసం పెరుగుతుందని తెలిపారు. మానవ వనరులను సమర్థవంతంగా వినియోగించుకోవాలని, ఉద్యోగులు తమ సామర్థ్యాలను ఎప్పటికప్పుడు పెంచుకోవాలని చెప్పారు. తప్పుడు ప్రచారాలను, విద్వేషాలు పెంచే ఘటనలను అదుపు చేసేలా ఉద్యోగులు, అధికారులు అప్రమత్తతతో వ్యవహరించాలని సూచించారు. ఇటీవల కాలంలో మానసిక సమస్యల కారణంగా కూడా కొంతమంది నేరాలకు పాల్పడుతున్నారని సీఎం పేర్కొన్నారు. డ్రగ్స్, గంజాయిలకు అలవాటు పడి తప్పుదారి పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.

# నీటి వాటాపై రాజీపడే ప్రసక్తే లేదు

**మొదటిపేజీ తరువాయి**

ముఖ్యంగా రాజోలిబండ డైవర్షన్ స్కీమ్ (ఆర్డీఎస్), తుంగభద్ర డ్యామ్ పరిధిలో తెలంగాణకు రావాల్సిన కృష్ణా నదీ జలాల వాటాపై ఈ మీటింగ్‌లో కీలక నిర్ణయాలు తీసుకున్నారు.

ఆర్డీఎస్ కింద తెలంగాణకు చట్టబద్ధంగా కేటాయించిన నీటి వాటా విషయంలో ఎవరితోనూ రాజీపడే ప్రసక్తే లేదని ఈ సందర్భంగా ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. ఆర్డీఎస్ ఆయకట్టు పరిధిలోని తెలంగాణ రైతుల ప్రయోజనాలను కాపాడేందుకు అన్ని రకాల చర్యలు తీసుకుంటుందని తెలిపారు.

తుంగభద్ర జలాల వినియోగంలో ఎగువ రాష్ట్రాలు (కర్ణాటక, ఏపీ) తీసుకునే ఏకపక్ష నిర్ణయాల వల్ల తెలంగాణ రైతులకు నష్టం జరగకుండా అప్రమత్తంగా వ్యవహరించాలని అధికారులను ఆదేశించారు. ట్రైబ్యునళ్లు, కృష్ణా నదీ యాజమాన్య బోర్డు, అంతర్రాష్ట్ర సమావేశాల వేదికగా తెలంగాణ హక్కులను చాలా బలంగా వినిపించాలని స్పష్టం చేశారు.

కృష్ణా పరీవాహక ప్రాంత రైతుల సాగునీటి అవసరాలకు తొలి ప్రాధాన్యం ఇవ్వాలని ఆదేశిస్తూ.. రాష్ట్ర ప్రయోజనాలకు భంగం కలిగించే ఏ నిర్ణయాన్నైనా తీవ్రంగా వ్యతిరేకిస్తామన్నారు. ఈ అంతర్రాష్ట్ర జల వివాదాలపై చట్టపరమైన, సాంకేతిక, పరిపాలనా అంశాలతో కూడిన ఒక సమగ్ర నివేదికను వెంటనే సిద్ధం చేయాలని ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు.

# టిటిడితో పాటు అన్ని దేవాలయాల్లో ప్రక్షాళన

**మొదటిపేజీ తరువాయి**

ముఖ్యమంత్రి సూచనలు, సలహాలతో అత్యంత పవిత్రమైన ఆలోచనతో ముందుకు తీసుకెళ్తున్నామన్నారు. ఆధ్యాత్మిక, సనాతన పరిరక్షణ కేంద్రాలుగా అనేక ఆలయాలను తీసుకువచ్చామని తెలిపారు. రెండేళ్ల పాలన గురించి ప్రజలకు ఎప్పటికప్పుడు వివరించాలనేది ముఖ్యమంత్రి అభిమతమని.. దానిలో భాగంగా వరుస కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి తెలిపారు. దేవాదాయ ధర్మాదాయ శాఖలో రెండు సంవత్సరాల ప్రగతిపై ఆనం మాట్లాడుతూ.. 2019-24 మధ్య రాష్ట్రంలో విచ్ఛిన్నకరమైన వాతావరణం ఉందని విమర్శించారు. దేవాలయాలు సమాజంలో భాగమనే విషయాన్ని నాడు మర్చిపోయారని మండిపడ్డారు. 2024లో ఆధ్యాత్మిక కార్యక్రమాలు ప్రారంభించాలని భావించినప్పుడు అప్పటికే భక్తులు, హిందూ బంధువులు అనేక ఇబ్బందులు పడ్డారన్నారు. రామతీర్థంలో శ్రీరామచంద్రుడి శిరచ్ఛేదం, దుర్గమ్మ క్షేత్రంలో వెండిసింహాలు మాయం, అంతర్వేదిలో రథం దగ్ధం వంటి అనేక సంఘటనలు నాడు జరిగాయని గుర్తుచేశారు. నాడు ఆ ప్రభుత్వం కనీసం పశ్చాత్తాపం కూడా వ్యక్తం చేయలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆదాయం తక్కువ ఉన్న ఆలయాల్లో దీపం వెలిగించే పరిస్థితి నాడు లేదని.. దీంతో ఆయా ఆలయాల జీర్ణోద్ధరణకు ప్రతినెలా పదివేల రూపాయలు ఇస్తున్నట్లు చెప్పారు. 692 ఆలయాల్లో పనులను ప్రారంభించామని.. కామన్ గుడ్ ఫండ్ నుంచి నిధులు సమకూర్చుతున్నామని చెప్పారు. టీటీడీ సౌలభ్యంతో రాష్ట్ర దేవాదాయ శాఖ ద్వారా భజన మందిరాలు నిర్మాణం చేయాలని నిర్ణయించామన్నారు. దేవాదాయ శాఖలో డిజిటల్ ట్రాన్స్‌ఫర్మేషన్ తీసుకువచ్చామని మంత్రి తెలిపారు. మన మిత్రా వాట్సాప్ గ్రూప్ ద్వారా అనేక సేవలు దర్శనం, ప్రసాదాలు, వసతి కల్పన చేస్తున్నామన్నారు. అంతా ఆన్‌లైన్‌లో ఏర్పాటు చేయడంతో భగవంతుడి పేరుతో

చేసే మోసాలను చాలా వరకూ తగ్గించగలిగామని చెప్పారు. డిజిటల్ వ్యవస్థతో దేవాలయ సేవల పట్ల ప్రజలకు నమ్మకం మరింత పెరిగిందన్నారు. ప్రభుత్వం వచ్చాక 970 ధర్మకర్తల మండలిలను నియమించామని తెలిపారు. 449 ఆలయాలకు పాలకమండలిని నియమించాలన్నారు. రాబోయే రోజుల్లో 65 ఆలయాల్లో అన్నప్రసాద వితరణకు చర్యలు తీసుకోవాలని సీఎం చంద్రబాబు చెప్పారని మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి పేర్కొన్నారు. ఇంద్రకీలాద్రి దేవాలయంలో నకిలీ టికెట్ల వ్యవహారంపై అంశంపై సమగ్ర విచారణకు ఆదేశాలు జారీ చేశామని తెలిపారు. గతంలో సమర్పించిన నివేదికలు పూర్తిస్థాయిలో లేవని భావిస్తున్నామని, అందుకే కొత్తగా విచారణ చేపట్టాలని నిర్ణయించామని స్పష్టం చేశారు.

తప్పు చేసిన అధికారులు, బాధ్యులు ఎవరైనా వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. జగన్ హయాంలో ఆలయాల్లో జరిగిన అక్రమాలు, పరిపాలనా లోపాలపై కూడా సమగ్రంగా పరిశీలిస్తున్నామని అన్నారు. గతంలో నివేదికలు సమర్పించిన అధికారుల పాత్రపైనా విచారణ చేస్తామని పేర్కొన్నారు. దేవాదాయ శాఖకు చెందిన భూముల పరిరక్షణపై తమ ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించినట్లు మంత్రి ఆనం స్పష్టం చేశారు. గతంలో జమీందారులు, ఇనాందారులు ఆలయాల నిర్వహణ కోసం భూములను కేటాయించేవారని, ప్రస్తుతం అలాంటి ఇనాం భూములు వేల ఎకరాల మేర ఉన్నాయని తెలిపారు. జగన్ హయాంలో నిర్లక్ష్యం కారణంగా ఆలయాల ఆస్తులు ప్రైవేటు వ్యక్తుల చేతుల్లోకి వెళ్లిన సందర్భాలు ఉన్నాయని మంత్రి ఆనం ఆరోపించారు. ప్రస్తుతం అలాంటి భూములను తిరిగి స్వాధీనం చేసుకునే ప్రయత్నాలు కొనసాగుతున్నాయని చెప్పుకొచ్చారు. దేవాదాయ శాఖ రికార్డుల ప్రకారం లక్షల ఎకరాల ఆస్తులు గుర్తించామని, భూముల వివాదాలకు సంబంధించిన సుమారు 2 వేల కేసులు పెండింగ్‌లో ఉన్నాయని మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి పేర్కొన్నారు.

# ప్రజా అర్జీలు బియాండ్ ఎస్ఎల్ఏకు వెళ్లకుండా సత్వరమే పరిష్కరించాలి

**పీజీఆర్ఎస్‌లో 349 ప్రజా దరఖాస్తుల స్వీకరణ**

**జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**







**నంద్యాల బ్యూరో, జూన్ 22 (రిపబ్లిక్ న్యూస్):** రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కారానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తున్న నేపథ్యంలో, ప్రజల నుంచి అందుతున్న అర్జీలను నాణ్యతతో, నిర్దేశిత గడువులోపు పరిష్కరించి బియాండ్ ఎస్ఎల్ఏ లోకి వెళ్లకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని పీజీఆర్ఎస్ హాల్‌లో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం అనంతరం వివిధ శాఖల అధికారులతో కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ సూరజ్ ధనుంజయ్, డీఆర్వో రాము నాయక్, పీజీఆర్ఎస్ నోడల్ అధికారి ఉమామహేశ్వరి, జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజా పరిష్కార వేదిక ద్వారా స్వీకరించిన ప్రతి అర్జీని క్షుణ్ణంగా పరిశీలించి, సమస్యలకు పరిష్కారం అందించాలని సూచించారు. ఇప్పటికే పరిష్కరించినప్పటికీ తిరిగి రీఓపెన్ అయిన 96 దరఖాస్తులపై ప్రత్యేక దృష్టి సారించి, సంబంధిత శాఖలు నాణ్యమైన పరిష్కార చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అలాగే ముఖ్యమంత్రి స్థాయిలో నిర్వహిస్తున్న ప్రజా పరిష్కార వేదికకు సంబంధించిన నాలుగు అర్జీలు పెండింగ్‌లో ఉన్నాయని, వాటిని అత్యంత ప్రాధాన్యతతో పరిశీలించి తగిన ఎండార్స్‌మెంట్‌తో త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు.

**రెవెన్యూ క్లినిక్‌ల ద్వారా 177 అర్జీల స్వీకరణ**

భూ సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన రెవెన్యూ క్లినిక్‌లు ప్రజలకు మరింత చేరువగా సేవలు అందిస్తున్నాయని కలెక్టర్ తెలిపారు. క్షేత్రస్థాయిలో సమస్యలను పరిశీలించి వేగవంతంగా పరిష్కరించే అవకాశాన్ని ఈ క్లినిక్‌లు కల్పిస్తున్నాయని పేర్కొన్నారు. జిల్లాలో నిర్వహించిన రెవెన్యూ క్లినిక్‌ల ద్వారా మొత్తం 177 దరఖాస్తులు స్వీకరించినట్లు తెలిపారు. వీటిలో రెవెన్యూ, గ్రామ/వార్డు సచివాలయ సేవలకు సంబంధించినవి 2, అడంగల్ సవరణలకు సంబంధించినవి 15, చుక్కల భూముల క్రమబద్ధీకరణ మరియు 22-ఏ భూములకు సంబంధించినవి 11, అసైన్డ్ భూములు మరియు భూ ఆక్రమణలకు సంబంధించినవి 33, రెవెన్యూ కోర్టు విచారణలు, ఆర్ఓఆర్ అంశాలకు సంబంధించినవి 67, సర్వే మరియు రీ-సర్వేలకు సంబంధించినవి 41, దేవాదాయ మరియు వక్ఫ్ భూములకు సంబంధించినవి 8 దరఖాస్తులు ఉన్నట్లు వివరించారు.

**పీజీఆర్ఎస్‌లో స్వీకరించిన కొన్ని ముఖ్య అర్జీలు**

1)డోన్ మండలం: తెలుగు రాజమ్మ అనే మహిళ తనకు వారసత్వంగా వచ్చిన సర్వే నంబర్ 460లోని నాలుగు ఎకరాల భూమిని తామే సాగు చేసుకుంటున్నప్పటికీ, రెవెన్యూ రికార్డుల్లో ఇతరుల పేర్లు నమోదు చేసి ఇబ్బందులకు గురిచేస్తున్నారని పేర్కొంటూ కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు.

2)బండి ఆత్మకూరు మండలం: పెద్ద దేవలాపురం గ్రామ ఎస్సీ కాలనీలోని 80 సెంట్ల భూమిలో 30 సెంట్ల భూమిని కొందరు ఆక్రమించి సాగు చేస్తున్నారని, ఆ భూమిని తిరిగి స్వాధీనం చేసి న్యాయం చేయాలని గ్రామస్థులు కలెక్టర్‌ను కోరారు.

3)సిరివెళ్ల మండలం: గోవిందపల్లె గ్రామానికి చెందిన సుబ్రమణ్యం, గ్రామ పొలిమేరలోని సర్వే నంబర్ 378లో తనకు 2.14 ఎకరాల భూమి ఉండగా, ఆన్‌లైన్ రికార్డుల్లో 2.06 ఎకరాలు మాత్రమే నమోదయ్యాయని, మిగిలిన భూమిని కూడా రికార్డుల్లో నమోదు చేయాలని విజ్ఞప్తి చేస్తూ కలెక్టర్‌కు దరఖాస్తు సమర్పించారు.

## సిద్దాపురం చెరువు నుండి భానుముక్కల, ఎర్రగూడూరు గ్రామాల వరకు కాలువ పనులు త్వరగా పూర్తి చేయాలి:-జనసేన పార్టీ నాయకులు



**పాములపాడు జూన్ 22 రిపబ్లిక్ న్యూస్:-** ఆత్మకూరు మండలంలోని, సిద్దాపురం చెరువు నుంచి కరివేన, నల్లకాలువ, కొత్త రామాపురం, పాములపాడు మండలంలోని, భానుముక్కల, ఎర్రగూడూరు గ్రామాల మీదుగా వెళ్లినటువంటి కాలువ పనులు త్వరగా పూర్తిచేసి, పొలాలకు నీరు అందించాలని ప్రభుత్వాన్ని కోరడం జరిగింది. భానుముక్కల గ్రామానికి చెందిన జనసేన పార్టీ నాయకులు మొల్ల. ఉస్మాన్ భాష, దస్తగిరి ల ఆధ్వర్యంలో జరిగిన ఈ కాలువ పనుల పరిశీలన కార్యక్రమానికి నందికొట్కూరు నియోజకవర్గం జనసేన పార్టీ సమన్వయ బాధ్యులు నల్లమల రవికుమార్ మరియు గంగాధర్ యాదవ్, బత్తుల కిరణ్ రాజ్, మాసుమ్ భాష, అలాగే భానుముక్కల గ్రామ రైతులు భారీ ఎత్తున విచ్చేసి ప్రభుత్వానికి విన్నవించుకున్నారు. ఈ కాలువకు వెలుగోడు రిజర్వాయర్ నుంచి సిద్దాపురం చెరువుకు నీరు వస్తుందనీ, ఆ తర్వాత సిద్దాపురం చెరువు నుంచి కరివేన, నల్లకాలువ, కొత్త రామాపురం, భానుముక్కల, ఎర్ర గూడూరు గ్రామాల మీదుగా వచ్చి తెలుగు గంగలో ఆ నీరు కలిసి పోయేలాగా ఈ ప్రాజెక్టు నిర్మించాలని ప్రభుత్వ ఉద్దేశం అన్నారు. అయితే ఈ కాలువతీత పనులు సిద్దాపురం చెరువు నుంచి కరివేన, నల్లకాలువ, కొత్త రామాపురం, భానుముక్కల గ్రామం వరకు మాత్రమే కాలువ తీసి వదిలిపెట్టారన్నారు. ఇక్కడి నుండి కేవలం 4 కిలోమీటర్లు కాలువ తీస్తే తెలుగు గంగ వస్తుందన్నారు. 4 కిలోమీటర్లు కాలువ తీయకపోవడం వల్ల ఆ యొక్క గ్రామాలకు సాగు నీరు రావడం లేదనీ అన్నారు. దాదాపుగా ఆ గ్రామాల ప్రజలు ఎన్నో సంవత్సరాల నుండి కోటి ఆశలతో ఎదురుచూస్తున్నారన్నారు. కూటమి ప్రభుత్వానికి వారి యొక్క బాధలు విన్నవించుకున్నారు. ఈ కాలువ పనులు పూర్తి చేసి, ఆ కాలువకు నీరు వదలడం వల్ల 5 గ్రామాలలోని, దాదాపు 10,000 వేల ఎకరాలకు సాగునీరు అంది రైతుల పొలాలు సస్యశ్యామలంగా పండుతాయన్నారు.

ఈ సమస్య పరిష్కారం చేయాలని నందికొట్కూరు నియోజకవర్గం ఎమ్మెల్యే గిత్త. జయసూర్య ని, జిల్లా ఎంపీ డాక్టర్ బైరెడ్డి. శబరమ్మ ని, నీటి పారుదల శాఖ మంత్రివర్యులు నిమ్మల రామానాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు లను ఆయా గ్రామాల రైతులు మరియు జనసేన పార్టీ బృందం కోరుచున్నారు.

## డీఎస్సీ-2025 మెరిట్ లిస్ట్, కేటగిరీ వారీ కటాఫ్ మార్కులు విడుదల చేయాలి: బీఎస్పీ

**కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించి డీఆర్వోకు వినతిపత్రం అందజేత డీఎస్సీ నియామకాలపై సీబీఐ విచారణకు డిమాండ్**






**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ జూన్ 22)** డీఎస్సీ-2025 మెరిట్ లిస్ట్‌తో పాటు కేటగిరీ వారీ కటాఫ్ మార్కులను ప్రభుత్వం తక్షణమే విడుదల చేయాలని బహుజన్ సమాజ్ పార్టీ (బీఎస్పీ) డిమాండ్ చేసింది. ఈ మేరకు బీఎస్పీ కర్నూలు అసెంబ్లీ అధ్యక్షుడు మధుకర్ ఆధ్వర్యంలో కర్నూలు కలెక్టరేట్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించి, అనంతరం డీఆర్వోకు వినతిపత్రం సమర్పించారు.

ఈ సందర్భంగా బీఎస్పీ కర్నూలు జిల్లా ఇన్‌చార్జి గాడి అరుణ్‌కుమార్ మాట్లాడుతూ, గతంలో నిర్వహించిన డీఎస్సీ నియామకాల మెరిట్ జాబితాలను ప్రభుత్వం బహిర్గతం చేసిందని, అయితే డీఎస్సీ-2025 మెరిట్ లిస్ట్‌ను ఇప్పటివరకు విడుదల చేయకపోవడం పలు అనుమానాలకు తావిస్తోందన్నారు.

డీఎస్సీ-2025లో ఈడబ్ల్యూఎస్ (ఆర్థికంగా బలహీన వర్గాలు) రిజర్వేషన్ల అమలుతో బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ అభ్యర్థుల కంటే తక్కువ మార్కులు సాధించిన ఓసీ అభ్యర్థులకు ఉద్యోగాలు లభించాయని ఆరోపించారు. దీనిపై పూర్తి పారదర్శకత కోసం మెరిట్ లిస్ట్, కటాఫ్ మార్కులను విడుదల చేయాలని కోరారు.

డీఎస్సీ-2025 నియామకాలలో అక్రమాలు, అవకతవకలు జరిగాయనే ఆరోపణలపై కేంద్ర దర్యాప్తు సంస్థ (సీబీఐ)తో విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. విచారణలో అవకతవకలు నిర్ధారణ అయితే తక్కువ మార్కులతో ఎంపికైన అభ్యర్థుల నియామకాలను రద్దు చేసి, అర్హత మేరకు ఎక్కువ మార్కులు సాధించిన అభ్యర్థులకు అవకాశం కల్పించాలని కోరారు. ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ల అమలుపై రాష్ట్ర ప్రభుత్వం పునరాలోచన చేయాలని, సామాజిక న్యాయం దృష్ట్యా అన్ని వర్గాలకు సమాన అవకాశాలు కల్పించాలని బీఎస్పీ నాయకులు పేర్కొన్నారు.

కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు సామేలు, ఉపాధ్యక్షుడు బోయ రవికుమార్, కార్యదర్శి సుంకన్న, ఎమ్మిగనూరు అధ్యక్షుడు బంగారప్ప, బీఎస్ఎఫ్ కన్వీనర్ హనుమన్న, కోశాధికారులు సలీం భాష, సాల్మన్ తదితరులు పాల్గొన్నారు.

## పెంచిన ఎరువుల ధరలను తగ్గించి 50 శాతం సబ్సిడీతో రైతులకు విత్తనాలు అందించాలి.

**రైతులకు ఎరువులు యాప్ ద్వారా కాకుండా మాన్యువల్ గా ఇవ్వాలి**

**ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జి రామకృష్ణ డిమాండ్**




**ఓర్వకల్లు ప్రతినిధి, జూన్ 22(రిపబ్లిక్ న్యూస్)** సోమవారం రోజు ఏపీ రైతు సంఘం ఆధ్వర్యంలో మండల అధ్యక్షులు ఎస్ మధుసూదన్ అధ్యక్షతన నిరసన కార్యక్రమం చేపట్టి తాసిల్దార్ విద్యాసాగర్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది, ఈ సందర్భంగా ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జి రామకృష్ణ ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి బి నాగన్న పాల్గొని ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత మూడు నాలుగు సంవత్సరాలుగా అతివృష్టి అనావృష్టి మరియు మద్దతు ధర లేక నకిలీ విత్తనాలతో తీవ్రమైన నష్టం చవిచూసి రైతులు అప్పుల పాలయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల ముందు రైతే రాజు దేశానికి రైతే వెన్నెముక అని గొప్పలు చెప్పి అధికారంలోకి వచ్చాక రైతులకు మద్దతు ధర కల్పిస్తామని విత్తనాలు ఎరువులు సబ్సిడీతో అందిస్తామని గొప్పలు చెప్పుకోవడం తప్ప అధికారంలోకి వచ్చిన తర్వాత ఏ ఒక్కటి రైతులకు అమలు చేయకపోగా గిట్టుబాటు ధర లేక నకిలీ విత్తనాలు ఎరువులతో రెండోవైపు ఇబ్బందులు పడుతూ మరోవైపు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్పొరేట్ సంస్థలకు పేద రైతుల భూములను కారు చౌకగా కట్టబెడుతున్నారని విమర్శించారు ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతుల పట్ల సానుకూలంగా స్పందించి పెంచినటువంటి ఎరువుల ధరలను తక్షణమే తగ్గించాలని 50% సబ్సిడీతో విత్తనాలు అందించాలని ప్రతి పంటకు గిట్టుబాటు ధర కల్పించాలని బలవంతపు భూసేకరణ ఆపాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు మధుసూదన్ సుంకిరెడ్డి సుధాకర్ హరి వెంకటేశ్వర్లు మద్దిలేటి నాగరాజు శేఖర్ రైతులు తదితరులు పాల్గొన్నారు

## పార్థివవదేహావానికి నివాళులు అర్పించిన

**ఆలూరు నియోజకవర్గం రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ వైకుంఠం శివప్రసాద్**





**చిప్పగిరి, జూన్, 22,( రిపబ్లిక్ న్యూస్)** చిప్పగిరి గ్రామంలో పోతురాజు రాముడు, తండ్రి పోతురాజు నరసింహుడు, అనారోగ్యంతో మరణించినారు, మరణించిన విషయం తెలుసుకున్న ఆలూరు నియోజకవర్గం రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ వైకుంఠం శివప్రసాద్ మరియు కర్నూలు జిల్లా జడ్పీటీసీ సంఘం మాజీ అధ్యక్షులు మీనాక్షి నాయుడు, బెల్డోన సహకార సంఘం అధ్యక్షులు కొండా రామాంజనేయులు, మండల కన్వీనర్ కొండా పురుషోత్తం, మాజీ సర్పంచ్ దాసరి గోవిందరాజులు, జనార్దన్ స్వామి, బోగేస్ స్వామి, జయన్న,చిప్పగిరి మండల నాయకులు, గ్రామ నాయకులు కార్యకర్తలు, కలిసి వారి నివాసానికి వెళ్లి భౌతిక దేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు, అనంతరం వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

## భౌతిక గాయానికి పూలమాల వేసి నివాళులర్పించిన ఎమ్మెల్యే బుసినే వీరుపాక్షి





**చిప్పగిరి, జూన్, 22,( రిపబ్లిక్ న్యూస్)** ఆలూరు నియోజకవర్గం చిప్పగిరి గ్రామంలో పోతూరాజు రాముడు, తండ్రి పోతురాజు నరసింహుడు, ఆనారోగ్యంతో మరణించాడు,ఈ విషయం తెలుసుకున్న ఆలూరు నియోజకవర్గం ఎమ్మెల్యే బుసినే విరుపాక్షి భౌతిక గాయనికి పూలమాలవేసి నివాళులు అర్పించి వారి కుటుంబాన్ని ఓదార్చి పరామర్శించారు, ఈ కార్యక్రమంలో వైస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు, పాల్గొనడం జరిగింది.

## నిరుద్యోగులకు ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేయాలి

**ఉద్యోగాలు కల్పించండి.. లేకపోతే నెలకు రూ.3,000 నిరుద్యోగ భృతి ఇవ్వండి: ఏఐవైఎఫ్ డిమాండ్**




**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ జూన్ 22)**ఎన్నికల సమయంలో నిరుద్యోగులకు ఇచ్చిన హామీలను కూటమి ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని కోరుతూ అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) ఆధ్వర్యంలో కర్నూలు కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు చేపట్టిన ఈ కార్యక్రమానికి నగర కార్యదర్శి బిసన్న అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు శ్రీరాములు, జిల్లా కార్యదర్శి శ్రీనివాసులు మాట్లాడుతూ ఎన్నికల ముందు సూపర్ సిక్స్ హామీలలో భాగంగా ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న రెండు లక్షల ఉద్యోగాలను భర్తీ చేస్తామని, ప్రతి సంవత్సరం జాబ్ క్యాలెండర్ విడుదల చేసి నియామకాలు చేపడతామని కూటమి ప్రభుత్వం హామీ ఇచ్చిందని గుర్తు చేశారు. అలాగే రాష్ట్రంలో 20 లక్షల ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని, అది సాధ్యం కాకపోతే నిరుద్యోగులకు నెలకు రూ.3,000 చొప్పున నిరుద్యోగ భృతి అందజేస్తామని ప్రకటించిందన్నారు. అధికారంలోకి వచ్చి రెండేళ్లు పూర్తయినప్పటికీ ఈ హామీల అమలులో ఎలాంటి పురోగతి కనిపించడం లేదని వారు విమర్శించారు. ఒకవైపు రెండేళ్ల పాలన విజయోత్సవాలు నిర్వహిస్తుండగా, మరోవైపు నిరుద్యోగులకు ఇచ్చిన హామీలను విస్మరించడం దురదృష్టకరమని పేర్కొన్నారు. ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న ఉద్యోగాలను భర్తీ చేయకపోవడం, ఉద్యోగాల కల్పనపై స్పష్టత ఇవ్వకపోవడం, నిరుద్యోగ భృతి అమలు చేయకపోవడం ద్వారా యువతను ప్రభుత్వం నిరాశపరుస్తోందని ఆరోపించారు. డీఎస్సీ నియామకాల విషయంలో కూడా అనేక అక్రమాలు జరిగాయని అభ్యర్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నప్పటికీ, వాటిపై ప్రభుత్వం స్పందించకుండా విజయోత్సవాల పేరుతో కాలయాపన చేస్తోందని మండిపడ్డారు. ఇప్పటికైనా ఎన్నికల హామీలను అమలు చేయాలని, లేకపోతే రాష్ట్రవ్యాప్తంగా నిరుద్యోగ యువతను ఏకతాటిపైకి తీసుకువచ్చి ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ ధర్నాలో ఏఐవైఎఫ్ నగర అధ్యక్షుడు నాగరాజు, నాయకులు చంటి, శ్రీకాంత్, అఖిల్, కళాఖర్, వీరయ్య, హుస్సేన్ భాషా, నాగేశ్వరరావు, ప్రభాకర్, రంగస్వామి, సురేంద్ర యాదవ్, సూర్య, మధు, కాసిం, శివ, రంగన్న తదితరులు పాల్గొన్నారు.

## ఓర్వకల్లు తోట అయ్యపు రెడ్డి కి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేసిన పాణ్యం ఎమ్మెల్యే ,ఓర్వకల్లు మండల టిడిపి అధ్యక్షులు నాగిరెడ్డి




**ఓర్వకల్లు ప్రతినిధి, జూన్ 22(రిపబ్లిక్ న్యూస్)** సోమవారం రోజునంద్యాల జిల్లా టిడిపి అధ్యక్షురాలు మరియు పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి సహకారంతో ఓర్వకల్లు గ్రామానికి చెందిన తోట అయ్యపు రెడ్డికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును .3,24,100 /-అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఓర్వకల్లు టిడిపి మండల అధ్యక్షులు దుగ్గపూటి నాగిరెడ్డి, మండల సీనియర్ నాయకులు విశ్వేశ్వర్ రెడ్డి, ఓర్వకల్లు మండల టిడిపి ప్రధాన కార్యదర్శి రాంభూపాల్ రెడ్డి, సింగిల్ విండో డైరెక్టర్ భాస్కర్ రెడ్డి, ఓర్వకల్లు చెన్నకేశవ స్వామి టెంపుల్ చైర్మన్ కె. వెంకటరామిరెడ్డి, శ్రీరామిరెడ్డి , శ్రీధర్ రెడ్డి, సతీష్ రెడ్డి,రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఓర్వకల్లు మండలం మోడల్ స్కూల్ లో ఈనెల24 వ తేదీన మిగిలిన సీట్లు భర్తీ కై ప్రవేశా పరీక్ష




**ఓర్వకల్లు ప్రతినిధి, జూన్ 22(రిపబ్లిక్ న్యూస్)** ప్రభుత్వ ఆదేశాల మేరకు 2026-27 విద్యా సంవత్సరానికి ఆంధ్రప్రదేశ్ మోడల్ స్కూల్ లో మిగిలి ఉన్న 7వ తరగతి, 8వ తరగతి, 9వ తరగతి ప్రవేశాల కోసం అర్హులైన దరఖాస్తు చేసుకున్న విద్యార్థుల కు మాత్రమే జూన్ 24 వ తేదీ ఓర్వకల్లు మోడల్ స్కూలు లో ఉదయం 10 గంటలకు జరిగే ప్రవేశ పరీక్ష కు తప్పక హాజరు కావాలి. హాజరు అయ్యే విద్యార్థి, పరీక్ష ప్యాడ్, పెన్ తో రాగలరు. ఫలితాల ప్రకటన ఈనెల25 న ప్రకటించబడుతుంది. సర్టిఫికేట్ పరిశీలన మరియు ప్రవేశాలు ఈనెల 26న నిర్వహించబడతాయి.

# ఓటు హక్కుప్రతి పౌరుడి బాధ్యత

**:- బిజెపి మండల అధ్యక్షులు రాయపాటి మురళీమోహన్‌లి**




**పాములపాడు జూన్ 22 రిపబ్లిక్ న్యూస్:-** ఓటు హక్కు ప్రతి పౌరుడి బాధ్యత. అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు కావాలని బిజెపి మండల అధ్యక్షులు రాయపాటి మురళీమోహన్ అన్నారు. ఎన్నికల సంఘం చేపట్టిన ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ ఐ ఆర్) కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రమైన పాములపాడులోని, పోలింగ్ బూత్ నెంబరు 207లో ప్రభుత్వ బూత్ లెవల్ అధికారి (బి ఎల్ ఓ) బాసుర్ బీ తో కలిసి ఇంటింటికి తిరుగుతూ ఓటు పై అవగాహన కల్పిస్తూ, ఓటర్ ను చైతన్య పరచడం జరిగింది. ఈ సందర్భంగా భారతీయ జనతా పార్టీ పాములపాడు మండల అధ్యక్షులు రాయపాటి మురళీమోహన్ మాట్లాడుతూ ప్రతి అర్హత కలిగిన పౌరుడు ఓటరుగా నమోదు కావాలని, ఓటరు జాబితాలో తమ వివరాలు సక్రమంగా ఉన్నాయో లేదో పరిశీలించుకోవాలని సూచించారు. అలాగే ఓటర్లందరూ ఎన్నికల ప్రక్రియలో చురుకుగా పాల్గొని, ప్రజాస్వామ్య బలోపేతానికి సహకరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు దామోదర్ రెడ్డి, బీజేపీ ప్రధాన కార్యదర్శి గోపాలకృష్ణయ్య, ప్రవీణ్ కుమార్ పాల్గొన్నారు.

# పట్టాల సాగుపై రైతులకు అవగాహన



**చౌడేపల్లి ప్రతినిధి జూన్ 22 రిపబ్లిక్ న్యూస్** మండల కేంద్రమైన చౌడేపల్లిలోని రైతు సేవా కేంద్రం (రైతన్న మీకోసం) లో సోమవారం రైతులకు ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ లీలా మాధవి ,మండల వ్యవసాయ అధికారి మోహన్ కుమార్, పుంగనూరు సహాయ వ్యవసాయ సంచాలకులు శివ కుమార్ లు, సంయుక్తంగా పాల్గొని రైతులకు ప్రస్తుత సీజన్‌కు సంబంధించిన సాగు పద్ధతులపై కీలక సూచనలు చేశారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ.. మారుతున్న వాతావరణ పరిస్థితులు, ఎల్ నినో ప్రభావం దృష్ట్యా రైతులు సాంప్రదాయ సాగు పద్ధతుల్లో మార్పులు చేసుకోవాలని కోరారు. ముఖ్యంగా భూగర్భ జలాలు, సాగునీటిని పొదుపుగా వాడుకోవడంలో భాగంగా బోరుబావుల కింద వరి సాగు విస్తీర్ణాన్ని తగ్గించి, పంటల వైవిధ్యీకరణ వైపు మొగ్గు చూపాలని, ప్రత్యామ్నాయ తక్కువ నీటితో పండే పంటలను సాగు చేయాలని పిలుపునిచ్చారు.

**ఏపీఏఐఎంఎస్ యాప్ ద్వారా పారదర్శక సేవలు:** వ్యవసాయ రంగంలో సాంకేతికత వినియోగాన్ని పెంపొందించేందుకు ప్రభుత్వం ప్రవేశపెట్టిన యాప్ యొక్క ఉపయోగాలను ఈ సందర్భంగా రైతులకు వివరించారు. ఈ యాప్ ద్వారానే యూరియా, డీఏపీ వంటి ఎరువుల పంపిణీ ప్రక్రియ మరింత పారదర్శకంగా జరుగుతుందని, రైతులందరూ ఈ యాప్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని అధికారులు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ సిబ్బంది స్థానిక రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# 25న వైష్ణవి దేవి ఆలయంలో చండీ హోమం



**చౌడేపల్లి ప్రతినిధి జూన్ 22 రిపబ్లిక్ న్యూస్** ఈనెల 25న పుదీపట్ల వైష్ణవి దేవి ఆలయంలో చండీ హోమాన్ని నిర్వహించినట్లు నిర్వాహకులు వినోద్ కుమార్ రెడ్డి ప్రధాన చిత్రాలు శ్రావణి లు తెలియజేశారు 25న ఆలయంలో నిజ జేష్ఠ శుద్ధ ఏకాదశిన పలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వేదపండితులతో సామూహిక చండీ హోమం కలశపూజ గోపూజ సుమంగళీ పూజ కన్య పూజ పూర్ణాహుతి అనంతరం అమ్మవారికి పంచామృత అభిషేకం మహా మంగళహారతి జరుగునని అన్నదాన శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు. భక్తులందరూ పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కావాలని వివరించారు.

# మొహరం వేడుకల్లో పచ్చని చెట్ల నరికివేతకు అడ్డుకట్ట

**: ఫారెస్ట్ రేంజర్ హెచ్చరిక**



**అనంతపురం/గుత్తి, జూన్ 22: (రిపబ్లిక్ న్యూస్)** మొహరం పండుగ సందర్భంగా పచ్చని చెట్లను నరికే వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని గుత్తి ఫారెస్ట్ రేంజర్ మధుబాబు హెచ్చరించారు. పండుగల పేరుతో చెట్లను నరికి అటవీ సంపదను దెబ్బతీయడం సహించబోమని స్పష్టం చేశారు. అనుమతులు లేకుండా పచ్చని చెట్లను నరికితే అటవీ శాఖ ప్రత్యేక నిఘా ద్వారా గుర్తించి కేసులు నమోదు చేస్తామని తెలిపారు. అడవుల పరిరక్షణలో ప్రజలు భాగస్వాములు కావాలని, పర్యావరణానికి హాని కలిగించే చర్యలకు దూరంగా ఉండాలని సూచించారు. మొహరం వేడుకలను సంప్రదాయబద్ధంగా నిర్వహించుకోవాలని, అయితే ప్రకృతి వనరులకు ఎలాంటి నష్టం కలగకుండా చూసుకోవాలని కోరారు. ఎక్కడైనా చెట్ల నరికివేత జరిగినట్లు సమాచారం అందితే వెంటనే స్పందించి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని మధుబాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫారెస్ట్ బీటర్ రమేష్, చంద్రశేఖర్, ప్రవీణ్, పాల్గొన్నారు.

## ఆంధ్రప్రదేశ్ రాష్ట్రవెనుకబడిన తరగతుల సంక్షేమ బిసిశాఖ మంత్రి సవితమ్మ ని కలిసిన జై గౌడ్ సేన జాతీయ సంఘం నాయకులు





**కర్నూలు ప్రతినిధి, జూన్ 22 (రిపబ్లిక్ న్యూస్)** సోమవారం రోజు జై గౌడ్ సేన జాతీయ సంఘం ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజధాని అమరావతి సెక్రటేరియట్ లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రవెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ మంత్రి సవితమ్మ ని కలవడం జరిగింది. గతంలో జరిగిన ఎన్నికలలో ఇచ్చిన హామీల్లో భాగంగా గీత కార్మికులకు గతంలోఅమలుపరచినటువంటి ఏదైతే ఆదరణ పథకం ఉందో ఆదరణ పథకాన్ని తిరిగి పునరుద్ధరించాలని ఆదరణ పథకంలో భాగంగా గతంలో గీత కార్మికులకు సైకిల్ ఇచ్చే విధానం సవరించి గీత కార్మికులకు ఎలక్ట్రికల్ మోపెడ్ అందించాలని అదేవిధంగా ఎవరైతే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా గీత వృత్తిలో లైసెన్సు పొందిన వృత్తి దారుల కుటుంబాలకు 200 యూనిట్ల కరెంటును ఉచితంగా అందించాలని లేనిపక్షంలో ప్రతి ఒక్క గీత కార్మికుని ఇంటికి సోలార్ పవర్ సిస్టంను పూర్తి సబ్సిడీతో ఏర్పాటు చేయాలని,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రవెనుకబడిన తరగతుల సంక్షేమ(బీజ) శాఖ మంత్రివర్యులు గా. సవితమ్మ కి మెమోరాండం సమర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జై గౌడ్ సేన జాతీయ అధ్యక్షులు డాక్టర్ మోర్ల ఏడుకొండలు గౌడ్ మరియు జై గౌడ్ సేన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు సింహాద్రి సాంబశివరావు గౌడ్, ఆంధ్రప్రదేశ్ ప్రచార కమిటీ అధ్యక్షులు పడమటి బాల సాయి గౌడ్, పలనాడు జిల్లా గౌరవాధ్యక్షులు పొలగని బ్రహ్మం గౌడ్ గుంటూరు జిల్లా నాయకులు మరియు గౌడ సంఘ నాయకులు పాల్గొన్నారు

# కప్పట్రాళ్ల జెడ్పీహెచ్ స్కూల్‌లో ఆకస్మిక తనిఖీ చేసిన రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ చైర్మన్ కప్పట్రాళ్ల బొజ్జమ్మ

**విద్యార్థులతో మమేకమై విద్యా పరిస్థితులపై ఆరా**





**దేవనకొండ, జూన్ 22( ప్రజా రిపబ్లిక్ న్యూస్):-** దేవనకొండ మండలం కప్పట్రాళ్ల గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సోమవారం స్టేట్ వాల్మీకి కార్పొరేషన్ చైర్మన్ కప్పట్రాళ్ల బొజ్జమ్మ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా దేవనకొండ మాజీ ఎంపీపీ కప్పట్రాళ్ల రామచంద్ర నాయుడు కూడా ఆమె వెంట పాల్గొన్నారు. పాఠశాలకు చేరుకున్న బొజ్జమ్మ ముందుగా తరగతి గదులను సందర్శించి విద్యార్థులకు అందుతున్న విద్యా సదుపాయాలను పరిశీలించారు. అనంతరం విద్యార్థులతో నేరుగా మాట్లాడి వారి చదువులు, హాజరు శాతం, పాఠశాలలో ఎదురవుతున్న సమస్యల గురించి వివరాలు తెలుసుకున్నారు. మధ్యాహ్న భోజన పథకం అమలును పరిశీలించిన ఆమె, విద్యార్థులకు అందిస్తున్న ఆహారం నాణ్యత, మెనూ ప్రకారం భోజనం అందిస్తున్నారా అనే అంశాలపై ఆరా తీశారు. విద్యార్థుల ఆరోగ్యం, పోషకాహారం విషయంలో ఎలాంటి నిర్లక్ష్యం



ఉండకూడదని సంబంధిత సిబ్బందికి సూచించారు. అలాగే పాఠశాలలోని మరుగుదొడ్లు, తాగునీటి సౌకర్యాలు, పరిశుభ్రత పరిస్థితులను పరిశీలించారు. విద్యార్థులకు అవసరమైన మౌలిక వసతులు పూర్తిస్థాయిలో అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

తరగతి గదుల పరిస్థితిని పరిశీలిస్తూ విద్యార్థులు సౌకర్యవంతమైన వాతావరణంలో విద్యాభ్యాసం కొనసాగించేందుకు అవసరమైన సదుపాయాలపై దృష్టి సారించారు. పాఠశాలలో ఉన్న సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి సంబంధిత అధికారులతో చర్చించి చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు.

ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ కప్పట్రాళ్ల రామచంద్ర నాయుడు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం పలు కార్యక్రమాలు చేపడుతోందన్నారు. విద్యార్థుల భవిష్యత్తు దృష్ట్యా పాఠశాలల్లో మౌలిక సదుపాయాల అభివృద్ధికి అందరూ సహకరించాలని కోరారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు తమ సమస్యలను చైర్మన్ బొజ్జమ్మ దృష్టికి తీసుకురాగా, వాటి పరిష్కారానికి కృషి చేస్తామని ఆమె భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, గ్రామ నాయకులు, విద్యార్థులు మరియు పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు. కప్పట్రాళ్ల గ్రామ పాఠశాలలో నిర్వహించిన ఈ ఆకస్మిక తనిఖీ స్థానికంగా ప్రాధాన్యత సంతరించుకుంది తెలియజేశారు

# నగర పరిశుభ్రతకు ప్రత్యేక చర్యలు

**ప్రధాన రహదారుల్లో పారిశుద్ధ్య పనులు ముమ్మరం చేయాలని కమిషనర్ చల్లా ఓబులేసు ఆదేశం**







**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ జూన్ 22)** నగరాన్ని పరిశుభ్రంగా, ఆహ్లాదకరంగా ఉంచేందుకు ప్రధాన రహదారులు, డివైడర్లు మరియు ప్రజా ప్రదేశాల్లో పారిశుద్ధ్య పనులను మరింత ముమ్మరం చేయాలని నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు అధికారులను ఆదేశించారు. ఆయన 5వ శానిటేషన్ డివిజన్‌లో ఆకస్మికంగా మస్టర్‌ను తనిఖీ చేసి, పారిశుద్ధ్య సిబ్బంది హాజరు, పనితీరును పరిశీలించారు.

అనంతరం ప్రభుత్వ అతిథి గృహం పరిసరాలు, రాజ్ విహార్, బుధవారపేట, మద్దూర్ నగర్, చెక్‌పోస్ట్ ప్రాంతాల్లో కొనసాగుతున్న పారిశుద్ధ్య కార్యక్రమాలను పరిశీలించారు. నగరంలోని ప్రధాన రహదారుల ఇరువైపులా, డివైడర్ల వద్ద ప్రత్యేక శుభ్రత చర్యలు చేపట్టి చెత్త పేరుకుపోకుండా చర్యలు తీసుకోవాలని శానిటేషన్ ఇన్‌స్పెక్టర్లకు సూచించారు. పరిశుభ్రమైన వాతావరణం కల్పించడంలో అధికారులు, సిబ్బంది మరింత బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ఆయన పేర్కొన్నారు. తదుపరి కొండారెడ్డి బురుజు సమీపంలోని అన్న క్యాంటీన్‌ను సందర్శించిన కమిషనర్, అక్కడి సౌకర్యాలను పరిశీలించారు. క్యాంటీన్‌కు వచ్చే ప్రజలకు మరింత సౌకర్యవంతంగా భోజనం చేసే అవకాశం కల్పించేందుకు బయట వరండాలో అదనపు టేబుళ్లను ఏర్పాటు చేయించారు. ఈ తనిఖీల్లో శానిటరీ సూపర్వైజర్ రమేష్ బాబు, శానిటేషన్ ఇన్‌స్పెక్టర్లు అనిల్ కుమార్,



జిలానీ, హుస్సేన్, లోకేష్, ఫరూక్ తదితరులు పాల్గొన్నారు. నగర పరిశుభ్రతకు సంబంధించి చేపడుతున్న చర్యలను నిరంతరం పర్యవేక్షిస్తామని అధికారులు తెలిపారు.

# చిన్నారుల విద్యాభివృద్ధికి జోయాలుకాస్ చేయూత

**విద్యార్థులకు బ్యాగులు, పుస్తకాల పంపిణీ**

**ముఖ్య అతిథులు మార్కెట్ యాడ్ చైర్ పర్సన్ బల్లపల్లవి, మాజీ సర్పంచ్ శ్రీనివాస రెడ్డి (ఉప్పరపల్లి), మేనేజర్ ప్రతాప్ జోయాలుక్కాస్**




**అనంతపురం ప్రతినిధి, జూన్ 22,(రిపబ్లిక్ న్యూస్):** సమాజ సేవలో భాగంగా విద్యార్థుల విద్యాభివృద్ధికి చేయూతనిస్తూ జోయాలుక్కాస్ అనంతపురం సప్తగిరి సర్కిల్‌లోని తొలి బ్రాంచ్ ఆధ్వర్యంలో సోమవారం ప్రత్యేక సేవా కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. విజయ్ పబ్లిక్ ప్రైమరీ స్కూల్ ప్రిన్సిపల్ శశికళ, సెయింట్ ప్రైమరీ స్కూల్ సిస్టర్ ట్రీజ సమక్షంలో నర్సరీ నుంచి నాలుగో తరగతి వరకు చదువుతున్న 100 మందికి పైగా విద్యార్థులకు అవసరమైన విద్యా సామగ్రిని అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థులకు స్కూల్ బ్యాగులు, గొడుగులు, నీళ్ల బాటిళ్లు, నోట్ పుస్తకాలు పంపిణీ చేశారు. చిన్నారుల ముఖాల్లో కనిపించిన ఆనందం అందరినీ ఆకట్టుకుంది. విద్యార్థిని విద్యార్థులకు ఇలాంటి సహాయం ఎంతో ఉపయోగకరమని పలువురు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మార్కెట్ యార్డ్ చైర్మన్ బల్ల పల్లవి,మాజీ సర్పంచ్ శ్రీనివాస రెడ్డి (ఉప్పరపల్లి), మేనేజర్ ప్రతాప్ జోయాలుకాస్ హాజరై విద్యార్థులకు విద్యా సామగ్రిని పంపిణీ చేశారు.

**ప్రతి ఒక్కరూ బాధ్యతగా విద్యార్థుల అభివృద్ధికి తోడ్పడాలి**

ఈ సందర్భంగా మార్కెట్ యార్డ్ చైర్మన్ బల్ల పల్లవి మాట్లాడుతూ సమాజంలోని ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా విద్యార్థుల అభివృద్ధికి తోడ్పడాలని, విద్యే సమాజ ప్రగతికి పునాది అని పేర్కొన్నారు. కార్పొరేట్ సంస్థలు సామాజిక బాధ్యతలో భాగంగా చేపడుతున్న ఇలాంటి సేవా కార్యక్రమాలు మరెన్నో సంస్థలకు ఆదర్శంగా నిలుస్తాయని కొనియాడారు.

**సామాజిక సేవలో జోయాలుకాస్ ముందంజ**

ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ శ్రీనివాస రెడ్డి (ఉప్పరపల్లి) మాట్లాడుతూ కుటుంబాలకు చెందిన చిన్నారులకు విద్యా సామగ్రి పంపిణీ చేయడం అభినందనీయమన్నారు.

సంస్థ లాభాలకే పరిమితం కాకుండా సమాజానికి తిరిగి సేవ చేసే దృక్పథంతో ముందుకు సాగడం ఇతర సంస్థలకు ఆదర్శంగా నిలుస్తోందని తెలిపారు. విద్యారంగానికి ప్రోత్సాహం అందించడం ద్వారా భవిష్యత్ తరాలకు బలమైన పునాది వేస్తున్న జోయాలుకాస్ సేవలను కొనియాడారు.

**భవిష్యత్తులో సామాజిక సేవలను మరింత విస్తృతం చేస్తాం**

జోయాలుక్కాస్ సప్తగిరి సర్కిల్ తొలి బ్రాంచ్ మేనేజర్ ప్రతాప్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థుల అవసరాలను దృష్టిలో ఉంచుకొని సంస్థ తరఫున ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. భవిష్యత్తులో కూడా విద్య, ఆరోగ్యం, సామాజిక సేవలకు సంబంధించిన కార్య క్రమాలను మరింత విస్తృతంగా చేపట్టనున్నట్లు వెల్లడించారు.




**విద్యా సామగ్రిని అందించిన జోయాలుక్కాస్ సంస్థకు ప్రత్యేక కృతజ్ఞతలు**

విజయ్ పబ్లిక్ ప్రైమరీ స్కూల్ ప్రిన్సిపల్ శశికళ, సెయింట్ ప్రైమరీ స్కూల్ సిస్టర్ ట్రీజ మాట్లాడుతూ చిన్నారులకు అవసరమైన విద్యా సామగ్రిని అందించి వారి చదువులకు ప్రోత్సాహం కల్పించిన జోయాలుక్కాస్ సంస్థకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. విద్యార్థుల తల్లిదండ్రులు కూడా సంస్థ సేవా కార్యక్రమాన్ని అభినందిస్తూ, ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థుల కుటుంబాలకు ఎంతో ఉపయోగమని పేర్కొన్నారు. కార్యక్రమంలో పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు, జోయాలుకాస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మట్టి మనిషి సాహిత్యమే నాగరికతకు మూలం

## సాహిత్యం మానవీయ విలువలకు ప్రతిబింబం: టీవీ రెడ్డి -పర్కపెల్లి యాదగిరికి ఉత్తమ కథా సంపుటి పురస్కారం

## 'మట్టి మనిషి సేవా పురస్కారం'తో రైతు గంగిరెడ్డి సుధాకర్‌రెడ్డికి ఘన సత్కారం

**శ్రీ సత్యసాయి / హిందూపురం జూన్ 22,(రిపబ్లిక్ న్యూస్):**
మట్టి మనిషి నోటి నుంచి వెలువడిన జీవనానుభవాలే సాహిత్యానికి పునాది అని, అలాంటి మట్టి మనిషి సాహిత్యమే నాగరికతకు, సమాజ చైతన్యానికి,

మానవీయ విలువలకు ప్రతిబింబం అని తెలుగు వెలుగు సాహిత్య సామాజిక సేవా సంస్థ అధ్యక్షులు టీవీ రెడ్డి పేర్కొన్నారు. హిందూపురం టీచర్స్ కాలనీలో తపన సాహిత్య వేదిక వ్యవస్థాపకులు, ప్రముఖ రచయిత సడ్లపల్లి చిదంబరరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన పురస్కార ప్రధానోత్సవ సభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.సభకు ప్రముఖ సాహితీవేత్త డాక్టర్ శాంతి నారాయణ అధ్యక్షత వహించారు. తపన సాహిత్య వేదిక ఆధ్వర్యంలో నిర్వహించిన కథా సంపుటి పోటీలలో తెలంగాణ రాష్ట్రం సిద్దిపేటకు చెందిన రచయిత పర్కపెల్లి యాదగిరి రచించిన 'పొలిమేర దాటే వేళ'



కథా సంపుటి 2026 సంవత్సరానికి ఉత్తమ కథా సంపుటిగా ఎంపికై పురస్కారాన్ని అందుకుంది. సభలో ఆయనకు ప్రశంసాపత్రం, జ్ఞాపిక అందజేసి ఘనంగా సత్కరించారు.

అలాగే కర్నూలు జిల్లా కోయిలకుంట్లకు చెందిన వ్యవసాయదారుడు గంగిరెడ్డి సుధాకర్‌రెడ్డికి "మట్టి మనిషి సేవా పురస్కారం" ప్రదానం చేశారు. రూ.5 వేల నగదు, ప్రశంసాపత్రం, జ్ఞాపికతో పాటు శాలువాతో ఘనంగా సన్మానించారు. రైతు జీవిత విలువలను సమాజానికి పరిచయం చేస్తూ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నందుకు ఆయనను ప్రత్యేకంగా అభినందించారు.

**ప్రజల భావోద్వేగాలే అసలైన సాహిత్యానికి ప్రాణం**

ఈ సందర్భంగా టీవీ రెడ్డి మాట్లాడుతూ తొలి మట్టి మనిషి నుంచే సహజ సాహిత్యం ఆసువుగా వెలువడిందని, అనంతరం పండితులు తమ రచనల ద్వారా వాటిని పుస్తక రూపంలో సమాజానికి అందించారని అన్నారు. గ్రామీణ జీవితం, రైతు అనుభవాలు, ప్రజల భావోద్వేగాలే అసలైన సాహిత్యానికి ప్రాణమని పేర్కొన్నారు. నేటి సమాజంలో సాహిత్యం మానవీయ విలువలను పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తోందన్నారు.కార్యక్రమంలో కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కార గ్రహీత ఆచార్య రాచపాలెం చంద్రశేఖర్‌రెడ్డి, డాక్టర్ తూముచెర్ల రాజారాం, సడ్లపల్లి చిదంబరరెడ్డి, తరిమెల అమర్నాథ్‌రెడ్డి, యాములపల్లి నర్సిరెడ్డి, పులివెందుల కొండారెడ్డి, వడ్డీ సుధాకర్, సామాజిక ఉద్యమ నాయకులు ఎస్.ఎం. భాష, రాజశేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# జోరుగా ఇసుక అక్రమ రవాణా




**మల్లాపూర్ జూన్ 22 (రిపబ్లిక్ న్యూస్):** మల్లాపూర్ మండలంలో ఇసుక అక్రమ రవాణా జోరుగా సాగుతున్నది. మండలంలోని రేగుంట పెద్ద వాగు నుంచి ఇసుకను అక్రమంగా తరలిస్తూ అందినకాడికి దండుకుంటున్నారు. గత కొన్ని రోజులుగా రేగుంట వాగులో ఇసుక తవ్వకాలు చేపడుతున్నారు. ప్రభుత్వం నుంచి ఎలాంటి అనుమతులు తీసుకోకుండానే ట్రాక్టర్లలో మల్లాపూర్, రాయికల్ మండలాలకు ఇసుక అక్రమ రవాణా చేస్తున్నారు.వాగు నుంచి ఇసుకను ఉదయం నుంచి సాయంత్రం వరకు తరలిస్తున్నా, సంబంధిత అధికారులు కనీసం ఇటు వైపు కన్నెత్తి సైతం చూడకపోవడం పలు అనుమానాలకు తావిస్తున్నది. రెవెన్యూ, పోలీస్ అధికారులు ప్రత్యేక దృష్టిసారించి ఇసుక అక్రమ రవాణాను అరికట్టాలని స్థానికులు కోరుతున్నారు.

# ఈనెల 24న సీఎం చంద్రబాబు నాయుడు జొన్నగిరి గోల్డ్ మైన్స్ కు రావడం అభివృద్ధికి శుభ సూచిక

## రెండేళ్ల పాలనలో కూటమి ప్రభుత్వంలో ఏపీ ఎంతో అభివృద్ధి సాధించింది

## కల్లూరు మాజీ సింగిల్ విండో అధ్యక్షులు మల్లెల పుల్లారెడ్డి

**కల్లూరు ప్రతినిధి, జూన్ 22(రిపబ్లిక్ న్యూస్)**




ఈ నెల 24 న సీఎం చంద్రబాబు నాయుడు జొన్నగిరి గోల్డ్ మైన్స్ ప్రారంభానికి రావడం రాష్ట్ర అభివృద్ధిలో మరో శుభసూచకంగా అందరూ భావిస్తారని కల్లూరు మాజీ సింగిల్ విండో అధ్యక్షులు మల్లెల పుల్లారెడ్డి వెల్లడించారు. ఈ మేరకు ఆయన సోమవారం స్థానిక కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ.సీఎం చంద్రబాబు నాయుడు అధినాయకత్వంలో కూటమి ప్రభుత్వం పాలన ఎంతో దిగ్విజయంగా రెండేళ్లు పూర్తిచేసుకుని ముందుకు సాగుతుందని ఆయన పేర్కొన్నారు. కేంద్రంలోని బిజెపి మద్దతుతో రాష్ట్ర ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలను దిగ్విజయంగా అమలు చేస్తుందని ఆయన గుర్తు చేశారు. రాష్ట్ర రాజధాని అతి వేగంగా పురో గాభివృద్ధికి ముందంజ వేస్తుందన్నారు. అలాగే రాష్ట్రంలో యువతకు ఎన్నో పరిశ్రమలను తెప్పించి నిరుద్యోగ సమస్యలు తీర్చడంలో రాష్ట్ర ప్రభుత్వం మన యువ నాయకుడు నారా లోకేష్ ఆధ్వర్యంలో ముందుకెళ్తుందన్నారు. ఇటు రాష్ట్రంలోనే గాక ప్రపంచంలోనే ప్రముఖ దేశాలలో పర్యటించి మన రాష్ట్రభివృద్ధికి కావలసిన పరిశ్రమలను అభివృద్ధి ఫలాలను అందించేందుకు మన సీఎం చంద్రబాబు నాయుడు ఎంతో కృషి చేస్తున్నారన్నారు. అలాగే మన కర్నూలు జిల్లాలో అభివృద్ధి పరిగెడుతుందన్నారు. ఇక్కడ మన ప్రజాప్రతినిధులు భారీ పరిశ్రమల శాఖ మంత్రి టీజీ భరత్, పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి, నంద్యాల ఎంపీ బైరెడ్డి శబరమ్మ నిరంతరం అభివృద్ధిని పరిగెత్తిస్తున్నారన్నారు. మినిస్టర్ భరత్ గుప్తా ఆధ్వర్యంలో కర్నూలు సిటీలో ఎన్నడు లేని విధంగా అభివృద్ధి పనులను ముందుకు సాగేలా చేస్తున్నారని తెలిపారు. అలాగే ఓర్వకల్లు మండలంలో ఎన్నో పరిశ్రమలను తెప్పించి జిల్లాలోని యువతకు పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలు లభించేలా మన ప్రజాప్రతినిధులు ఎమ్మెల్యే, ఎంపీలు నిరంతరం కృషి చేస్తున్నారని ఆయన పేర్కొన్నారు. ఈ కూటమి ప్రభుత్వం లోనే మన అభివృద్ధి పరంపర కొనసాగుతుందని గత వైసిపి ప్రభుత్వం లో అయితే అనేక సమస్యలతో ప్రజానీకం సతమతమయ్యేది అన్నారు. అల్లర్లు సృష్టించి ప్రజలను భయభ్రాంతులకు గురి చేసేవారన్నారు. ఇంకా మున్ముందు మన కూటమి ప్రభుత్వంలో రాష్ట్రాభివృద్ధి ఎంతో పురోగతి సాధిస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

# కార్మికుల సమస్యలు పరిష్కరించండి

## ఏఐటీయూసీ, ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్



**అనంతపురం / గుంతకల్, జూన్ 22,(రిపబ్లిక్ న్యూస్):**
పట్టణ జనాభాకు అనుగుణంగా మున్సిపల్ కార్మికుల సంఖ్యను పెంచడంతో పాటు కార్మికుల సమస్యలను పరిష్కరించాలని ఏఐటీయూసీ,ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు పేర్కొన్నారు.సోమవారం గుంతకల్ ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాంకు ఏఐటీయూసీ, ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు వినతిపత్రం అందజేశారు. రాష్ట్ర ప్రభుత్వం శానిటేషన్, ఇంజినీరింగ్ విభాగాలను థర్డ్ పార్టీ కాంట్రాక్టర్లకు అప్పగించే విధానాన్ని ఉపసంహరించుకోవాలని, హైకోర్టు ఆదేశాల మేరకు ఒప్పంద, పొరుగు సేవల కార్మికులను శాశ్వత ఉద్యోగులుగా గుర్తించాలని కోరారు.

**సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలి**

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 60 సంవత్సరాలకు పదవీ విరమణ చేసిన కార్మికుల కుటుంబ సభ్యుల్లో ఒకరికి ఉద్యోగ అవకాశం కల్పించడంతో పాటు విధి నిర్వహణలో మరణించిన కార్మికుల కుటుంబాలకు కూడా ఉపాధి కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను మున్సిపల్ కార్మికులకు వర్తింపజేయడం, గ్రాట్యుటీ చట్టం ప్రకారం బకాయిలను విడుదల చేయడం, పీఆర్సీ అమలు చేసి 30 శాతం మధ్యంతర భృతి మంజూరు చేయడం, పెండింగ్ బకాయిలను చెల్లించడం, సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని కోరారు.

జీవో నెం.25 ప్రకారం మరణించిన కార్మికుల కుటుంబాలకు నష్టపరిహారం చెల్లించడం, ఔట్‌సోర్సింగ్ కార్మికుల పదవీ విరమణ వయస్సును 62 సంవత్సరాలకు పెంచడం, కార్మికులందరికీ నెలకు రూ.35 వేల వేతనం అందించడం, పని భారం తగ్గించే చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యేను కోరారు. కార్మికుల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని విజ్ఞప్తి చేసినట్లు నాయకులు తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు బి. మహేష్, ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి జి. చిరంజీవి, ఏఐటీయూసీ మండల అధ్యక్షుడు సురేష్, యూనియన్ జిల్లా అధ్యక్షుడు నరసయ్య, జిల్లా సహాయ కార్యదర్శి కొండయ్య, వాసు, ఇసాక్, నాగరాజు, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# యోగాంధ్రలో అనంతపురం జైత్రయాత్ర

**రాష్ట్ర స్థాయి విజేతలను అభినందించిన కలెక్టర్ ఆనంద్**

**అనంతపురం ప్రతినిధి, జూన్ 22,(రిపబ్లిక్ న్యూస్):**
అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన యోగాంధ్ర 2026 పోటీల్లో అనంతపురం జిల్లా ప్రతినిధులు విశేష ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయిలో ఆరు బహుమతులు సాధించి జిల్లా ఖ్యాతిని చాటారు. సోమవారం కలెక్టరేట్‌లోని రెవెన్యూ భవనంలో రాష్ట్ర స్థాయి విజేతలు జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్‌ను కలవగా, వారిని ప్రత్యేకంగా అభినందించి భవిష్యత్తులో జాతీయ, అంతర్జాతీయ స్థాయిల్లోనూ రాణించాలని ఆకాంక్షించారు. జూన్ 15, 16, 17 తేదీల్లో నిర్వహించిన జిల్లా స్థాయి యోగా పోటీల్లో ప్రథమ స్థానాలు సాధించిన వారిని రాష్ట్ర స్థాయికి ఎంపిక చేయగా, జూన్ 18, 19 తేదీల్లో విజయవాడ సమీపంలోని గుంటుపల్లి డాన్ బాస్కో ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో జరిగిన రాష్ట్ర స్థాయి పోటీల్లో జిల్లాకు చెందిన 18 మంది పాల్గొని ఆరుగురు విజేతలుగా నిలిచారు.

**చెయ్యేడు గ్రామానికి చెందిన వరుణవి ప్రథమ స్థానం**

జూనియర్ విభాగంలోని ఫోటోగ్రఫీ పోటీల్లో అనంతపురం రూరల్ మండలం చెయ్యేడు గ్రామానికి చెందిన ఆరో



తరగతి విద్యార్థిని వరుణవి ప్రథమ స్థానం సాధించి అందరి ప్రశంసలు అందుకోగా, స్లోగన్ పోటీల్లో గోపాలం గిరిధర్ ద్వితీయ స్థానం సాధించారు. యంగ్ విభాగంలో డాక్టర్ సృజన క్విజ్ పోటీల్లో ప్రథమ స్థానం కైవసం చేసుకోగా, భావన రసజ్ఞ స్లోగన్ పోటీల్లో తృతీయ స్థానం దక్కించుకున్నారు. సీనియర్ విభాగంలో సోలో యోగాసన పోటీల్లో ఎం.చలపతి, యోగా పాటల పోటీల్లో ఎ.లక్ష్మీనారాయణ తృతీయ స్థానాల్లో నిలిచారు. గత ఏడాది యోగాంధ్ర2025లోనూ ప్రతిభ చాటిన భావన రసజ్ఞ, ఎం.చలపతి ఈసారి కూడా తమ ప్రతిభను కొనసాగించడం విశేషం. ముఖ్యంగా పోలీస్ కానిస్టేబుల్‌గా విధులు నిర్వర్తిస్తున్న ఎం.చలపతి 2025లో విశాఖపట్నంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సమక్షంలో నిర్వహించిన అంతర్జాతీయ యోగా దినోత్సవ ప్రధాన కార్యక్రమంలో యోగా ప్రోటోకాల్ ప్రదర్శనలో పాల్గొని ప్రశంసలు అందుకున్నారు.

**అనంత ఖ్యాతిని ప్రపంచ స్థాయికి తీసుకెళ్లాలి : కలెక్టర్**

రాష్ట్ర స్థాయి విజేతలకు జూన్ 21న విజయవాడలోని ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో నిర్వహించిన అంతర్జాతీయ యోగా దినోత్సవ ప్రధాన కార్యక్రమంలో ప్రత్యేక స్థానం కల్పించగా, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ప్రముఖ యోగ గురువు బాబా రాందేవ్, మంత్రుల సమక్షంలో నిర్వహించిన యోగా ప్రోటోకాల్ కార్యక్రమంలో పాల్గొనే అవకాశం దక్కింది. అనంతరం మంత్రులు స్వయంగా విజేతలను అభినందించి మోమెంటోలు, సర్టిఫికెట్లు అందజేశారు. జిల్లాలో యోగాంధ్ర కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించి ప్రతిభావంతులను రాష్ట్ర స్థాయికి తీసుకెళ్లి బహుమతులు సాధించేలా ప్రోత్సహించిన యోగాంధ్ర జిల్లా ఇన్‌చార్జ్ జి.రామకృష్ణారెడ్డి, యోగాంధ్ర పోటీల ఇన్‌చార్జ్, ఆయుష్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రామ్‌కుమార్, యోగా మాస్టర్ కృష్ణవేణిలను కూడా కలెక్టర్ ఓ.ఆనంద్ ప్రత్యేకంగా అభినందించారు. జిల్లాకు చెందిన యోగ సాధకులు రాష్ట్ర స్థాయిలో సత్తా చాటడం గర్వకారణమని, భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించి అనంతపురం ఖ్యాతిని ప్రపంచ స్థాయికి తీసుకెళ్లాలని కలెక్టర్ ఆకాంక్షించారు.

# ముఖ్యమంత్రి పర్యటనకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

## జొన్నగిరిలో హెలిప్యాడ్, సభా ప్రాంగణం, భద్రతా ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్ డా. ఏ. సిరి, ఎస్పీ విక్రాంత్ పాటిల్

**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ జూన్ 22)**
రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈ నెల 24న జిల్లాలో పర్యటించనున్న నేపథ్యంలో అన్ని ఏర్పాట్లను త్వరితగతిన పూర్తి చేసి, ఎలాంటి లోటుపాట్లకు తావు లేకుండా చూడాలని జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి అధికారులను ఆదేశించారు.

పత్తికొండ నియోజకవర్గంలోని జొన్నగిరిలో ఉన్న జియో మైసూర్ గోల్డ్ మైన్స్ ప్లాంట్‌లో ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా ఏర్పాటు చేస్తున్న హెలిప్యాడ్, మైనింగ్ వ్యూ పాయింట్, బహిరంగ సభా ప్రాంగణం, వివిధ స్టాళ్ల ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి, జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ పరిశీలించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి పర్యటన విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. హెలిప్యాడ్ కోఆర్డినేట్లు, లైటింగ్, ఇతర సాంకేతిక అంశాలపై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. బహిరంగ సభకు 5 వేల నుంచి 10 వేల మంది వరకు ప్రజలు హాజరయ్యే అవకాశం ఉన్నందున వారికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా తగిన ఏర్పాట్లు





చేయాలని ఆదేశించారు.

ప్రజలకు తాగునీరు, భోజన వసతి, మరుగుదొడ్లు, పార్కింగ్, సీటింగ్ తదితర సౌకర్యాలను సమృద్ధిగా కల్పించాలని సూచించారు. వేదిక నిర్మాణం, సభా ప్రాంగణ నిర్వహణ, రాకపోకల ఏర్పాట్లపై అధికారులకు దిశానిర్దేశం చేశారు.

భద్రతా ఏర్పాట్లు, ట్రాఫిక్ నియంత్రణ తదితర అంశాలపై జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్‌తో కలిసి సమీక్ష నిర్వహించిన కలెక్టర్, అవసరమైన చర్యలు చేపట్టాలని పోలీసు అధికారులకు సూచించారు.

జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా భద్రతా పరంగా ఎలాంటి లోటుపాట్లు లేకుండా పకడ్బందీ చర్యలు చేపట్టాలని పోలీసు అధికారులను ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్, ఉమ్మడి గ్రంథాలయ సంస్థ చైర్మన్ తుగ్గలి నాగేంద్ర, జిల్లా టీడీపీ అధ్యక్షురాలు గుడిసె కృష్ణమ్మ, ఆర్ అండ్ బి ఎస్ఈ మహేశ్వర రెడ్డి, డ్వామా పీడీ నరసింహారెడ్డి, కర్నూలు మున్సిపల్ కమిషనర్ ఓబులేసు, విద్యుత్ శాఖ ఎస్ఈ ప్రదీప్ కుమార్, కర్నూలు ఆర్డీఓ సందీప్ కుమార్, పత్తికొండ ఆర్డీఓ ఓబులేసు, ఆదోని ఇన్‌చార్జి సబ్ కలెక్టర్ మధుసూదన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పీజీఆర్ఎస్ అర్జీలను నాణ్యతతో పరిష్కరించాలి

## రీ ఓపెన్, ఇంప్రాపర్ రెడ్రెసల్ కేసులు తగ్గించాలి డీఆర్వో వెంకటనారాయణమ్మ

**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ జూన్ 22)**
ప్రజల సమస్యల పరిష్కారంలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావులేకుండా, అర్జీదారులు పూర్తిగా సంతృప్తి చెందేలా నాణ్యమైన పరిష్కారాలను అందించాలని జిల్లా రెవెన్యూ అధికారి వెంకటనారాయణమ్మ సంబంధిత అధికారులను ఆదేశించారు.కలెక్టరేట్‌లోని సునయన ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్) కార్యక్రమంలో ప్రజల నుంచి అందిన వివిధ వినతులను ఆమె స్వీకరించి, వాటి సత్వర పరిష్కారానికి అధికారులకు సూచనలు చేశారు.ప్రజా సమస్యల పరిష్కారం ప్రభుత్వ యంత్రాంగం యొక్క ప్రధాన బాధ్యత అని పేర్కొన్న డీఆర్వో, పీజీఆర్ఎస్ ద్వారా అందుతున్న ప్రతి అర్జీని అత్యంత ప్రాధాన్యతతో పరిశీలించి, నిర్ణీత గడువులోగా సమర్థవంతంగా పరిష్కరించాలని ఆదేశించారు. అర్జీల పరిష్కారంలో జాప్యం ఉండకూడదని, పిటిషనర్లకు అందించే ఎండార్స్‌మెంట్‌లు స్పష్టంగా, సులభంగా అర్థమయ్యే విధంగా ఉండాలని సూచించారు.సమస్యను





వెంటనే పరిష్కరించడం సాధ్యం కాని పరిస్థితుల్లో అందుకు గల కారణాలను పూర్తిగా వివరించడంతో పాటు, తీసుకోబోయే చర్యలపై కూడా అర్జీదారులకు అవగాహన కల్పించాలని పేర్కొన్నారు. ఫిర్యాదు అందిన వెంటనే సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలన చేపట్టి, వాస్తవ పరిస్థితులను తెలుసుకొని సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సూచించారు.పీజీఆర్ఎస్‌లో నమోదవుతున్న రీ ఓపెన్, ఇంప్రాపర్ రెడ్రెసల్ కేసుల సంఖ్యను పూర్తిగా తగ్గించే దిశగా ప్రత్యేక చర్యలు చేపట్టాలని ఆదేశించిన ఆమె, అర్జీల పరిష్కారంలో నాణ్యత, పారదర్శకత, జవాబుదారీతనం స్పష్టంగా కనిపించేలా అధికారులు వ్యవహరించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈవో వెంకటరమణారెడ్డి, జిల్లా ఎంప్లాయిమెంట్ ఆఫీసర్ దీప్తి, సర్వ శిక్ష అభియాన్ ప్రాజెక్ట్ ఆఫీసర్ డాక్టర్ లోకరాజు తదితర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

బాక్స్ ఐటమ్: ఈ వారం పెండింగ్‌లో ఉన్న అన్ని పీజీఆర్ఎస్ అర్జీలు, ఫిర్యాదులను త్వరితగతిన పరిష్కరించి నివేదికలు సమర్పించాలని డీఆర్వో అధికారులను ఆదేశించారు.

# చెరువు వాగు వంక పూడికతీత పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే శ్రీధర్.





**రైల్వే కోడూరు జూన్ 22 రిపబ్లిక్ న్యూస్.**
ఓబులవారిపల్లి మండలంలోని పెద్దఓరంపాడు చెరువు కాలువ వాగు వంక పూడిక తీసి శుభ్రపరిచే కార్యక్రమాన్ని రైల్వే కోడూరు జనసేన పార్టీ శాసనసభ్యులు ఆరవ శ్రీధర్ సోమవారం హిటాచి ఎక్కి స్వయంగా డ్రైవ్ చేసి పనులు ప్రారంభించారు, చెరువులోనికి నీరు చేరే వాగు వంక కాలువ పీచు మొక్కలతో చెట్లతో ప్రవాహ మట్టితో పూడిపోవడంతో చెరువులో నీటి నిలువ సాంద్రత తగ్గిపోవడంతో పంటలు పండించుటకు నీరు సరిపోవ క పోవడంతో చెరువు కింద ఆయకట్టు రైతులు, కూడా చైర్మన్ రైల్వేకోడూరు తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడుముక్కా రూపానంద రెడ్డి, ఎమ్మెల్యే అరవ శ్రీధర్ దృష్టికి రైతులు తమ గోడును వినిపించుకోవడంతో స్పందించిన ప్రజాప్రతినిధులు అధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కారానికి జల ధార కార్యక్రమంలో భాగంగా రూపానంద రెడ్డి సతీమణి తెలుగుదేశం పార్టీ నాయకురాలు ముక్కా వరలక్ష్మి ఎమ్మెల్యే ఆర్వ శ్రీధర్

కొబ్బరికాయ కొట్టి పనులను ప్రారంభించారు . ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ రైతన్నల అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్నారు. వినూత్నమైన కార్యక్రమాలతో రైతులకు వ్యవసాయానికి అవసరమైన ఆధునిక వసతులు అందేలా చర్యలు చేపడుతున్నారు. చెరువులు, కాలువలు, వాగులను పునరుద్ధరించడం ద్వారా వర్షపు నీరు వృథా కాకుండా భూగర్భ జలాల పెరుగుదలకు తోడ్పటు నందిస్తున్నారు,.కూటమి ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల్లో నీటి వనరుల అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తూ జలధార కార్యక్రమాన్ని విజయవంతంగా అమలు చేస్తున్నామన్నారు, వరలక్ష్మి మాట్లాడుతూ రైతుల అభ్యున్నతి కోసం చెరువు ఆయకట్టు రైతుల అభ్యర్థన మేరకు కాలువలు వంకలు వాగులు పూడిక తీసి శుభ్రం చేసి రైతుల సంక్షేమ కోసం కుటుంబ ప్రభుత్వం ఎప్పుడు ముందుంటుందని ఆమె అన్నారు కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ యువ నాయకుడు సాయి వికాస్ రెడ్డి, కౌలూరి గజేంద్రనాయుడు జీవీపురం వెంకటేశ్వర్లు ఆచారి ఎన్డీఏ కూటమి నాయకులు కార్యకర్తలు ఆయకట్టు రైతులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ : ముక్కా వరలక్ష్మి.





**రైల్వే కోడూరు జూన్ 22 రిపబ్లిక్ న్యూస్.**
పెనగలూరు మండలం సింగారెడ్డిపల్లి గ్రామానికి చెందిన మంజుల రత్నమ్మకు 25 వేల 400 రూపాయల ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కును కూడా చైర్మన్ రైల్వే కోడూరు తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు రూపానంద రెడ్డి సతీమణి తెలుగుదేశం పార్టీ నాయకురాలు ముక్కా వరలక్ష్మి సోమవారం పంపిణీ చేయడం జరిగినది, అలాగే కొత్త సింగనమల గుండ్లూరు లక్ష్మీనరసింహకు 43,759 చెక్కును ఓబిలి కట్ట పద్మావతికి 37,873 రూపాయలు చెక్కును అదే గ్రామానికి చెందిన కాళీ రాజేంద్రప్రసాద్ కు 53,734 రూపాయల చెక్కును పెనగలూరు మండలం నల్లపురెడ్డి పల్లి దళితవాడకు చెందిన ఒప్పత్తూరు దేవికి 77,900 చెక్కును అదే గ్రామానికి చెందిన కుండల స్వర్ణలతకు 50 వేల వేల 348 రూపాయల చెక్కును పెనగలూరు మండలం నారాయణ నెల్లూరు వెలగచర్ల రామిరెడ్డి గారి కృష్ణప్రియకు 40786రూపాయలు చెక్కును అదే గ్రామానికి చెందిన అలివేలు సుబ్బ నరసయ్యకు 2040 చెక్కును అదే గ్రామానికి చెందిన పసుపులేటి వెంగమ్మ చనిపోవడంతో వెంగయ్యకు 68,862, వేల రూపాయల చెక్కును పెనగలూరు గ్రామానికి చెందిన బంట్రోతు బుజ్జమ్మకు 40 వేల రూపాయల చెక్కును కొత్త సింగనమాలకు చెందిన పి వెంకట అనిల్ కుమార్ కి 1,32, 466 వేల రూపాయల చెక్కును పంపిణీ చేయడం జరిగినది, అదే మండలానికి చెందిన ఈటమారపురం పంచాయతీ మూగవారిపల్లి గ్రామానికి చెందిన బత్తిన వెంకటరెడ్డికి 66, 695 రూపాయల చెక్కును వారి స్వగృహం నందు పంపిణీ చేయడం జరిగినది ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆర్వో శ్రీధర్, తెలుగుదేశం నాయకురాలు వరలక్ష్మి మాట్లాడుతూ పేదరికంలో ప్రజలు అనారోగ్య సమస్యల వల్ల ఉన్నత వైద్యం చేయించుకోలేక ఇబ్బంది పడుతున్న తరుణంలో ప్రభుత్వం వారి వైద్య ఖర్చులకు గాను ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి కొంత డబ్బును మంజూరు చేయడం జరిగినది అన్నారు ఈ కార్యక్రమంలో పలువురు అధికారులు ఎన్ డి ఏ కూటమి నాయకులుకార్యకర్తలు పాల్గొన్నారు,

# సంక్షేమ హాస్టళ్లలో సమస్యలు పరిష్కరించాలి

**ఫీజు రియంబర్స్మెంట్ తక్షణమే విడుదల చేయాలి**

**జీవో నెంబర్ 77 రద్దు చేయాలి : ఏ ఐ ఎస్ ఏ**




**అనంతపురం ప్రతినిధి, జూన్ 22,(రిపబ్లిక్ న్యూస్):**
రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల సమస్యలను నిర్లక్ష్యం చేస్తూ వారి భవిష్యత్తుతో చెలగాటమాడుతోందని ఆల్ ఇండియా స్టూడెంట్స్ అసోసియేషన్ (ఐసా) తీవ్రంగా విమర్శించింది. విద్యార్థుల న్యాయమైన డిమాండ్ల సాధన కోసం సోమవారం అనంతపురం జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట ఐసా ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. అనంతరం జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ కు వినతిపత్రం అందజేశారు.
ఈ సందర్భంగా ఐసా రాష్ట్ర కార్యదర్శి నాగార్జున , జిల్లా అధ్యక్షులు శివకుమార్ మాట్లాడుతూ ఎన్నికల సమయంలో విద్యార్థులకు అనేక హామీలు ఇచ్చిన కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వాటిని అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని విమర్శించారు. రాష్ట్రంలో వేలాది మంది విద్యార్థులు ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు విడుదల కాక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వం వెంటనే పెండింగ్‌లో ఉన్న రూ.6400 కోట్ల ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలను విడుదల చేసి విద్యార్థుల విద్యకు భరోసా కల్పించాలని డిమాండ్ చేశారు.
సంక్షేమ హాస్టళ్లలో పెరుగుతున్న ధరలకు అనుగుణంగా మెస్ ఛార్జీలు లేకపోవడంతో విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందడం లేదని, కాబట్టి మెస్ ఛార్జీలను నెలకు రూ.3000కు పెంచాలని కోరారు. అలాగే పీజీ విద్యార్థుల ఉన్నత విద్యకు అడ్డంకిగా మారిన జీఓ నెంబర్ 77ను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు.విద్యార్థుల సంక్షేమానికి తగిన నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. కూటమి ప్రభుత్వానికి చిత్త శుద్ధి ఉంటే విద్యార్థుల సమస్యలపై ప్రభుత్వం స్పందించి పరిష్కరించాలని లేకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఉన్న విద్యార్థులను కలుపుకొని జిల్లా కలెక్టరేట్ లను ముట్టడిస్తామని హెచ్చరించారు.
ఈ కార్యక్రమంలో ఐసా జిల్లా కన్వీనర్ కృష్ణ, జిల్లా కమిటీ సభ్యులు రమేష్, ప్రతాప్, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా ఉత్తమ విధానాలపై ప్రత్యేక బుక్‌లెట్‌ను సిద్ధం చేయండి

**రెండేళ్ల అభివృద్ధి ప్రస్థానాన్ని ఒకే బుక్‌లెట్‌లో ఆవిష్కరించాలి**

**శాఖల సమన్వయంతో నాణ్యమైన సక్సెస్ స్టోరీలను రూపొందించాలి**

**జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి**



**నంద్యాల బ్యూరో, జూన్ 22 (రిపబ్లిక్ న్యూస్):**
గత రెండేళ్ల కాలంలో జిల్లాలో వివిధ శాఖలు అమలు చేసిన ఉత్తమ విధానాలు, వినూత్న కార్యక్రమాలు, ప్రజలకు అందించిన మెరుగైన సేవలను సమగ్రంగా ప్రతిబింబించేలా ఉత్తమ కథనాలతో ప్రత్యేక బుక్‌లెట్‌ను సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టర్ క్యాంప్ కార్యాలయం నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రతి శాఖ తమ పరిధిలో అమలు చేసిన ఉత్తమ విధానాలు, సక్సెస్ స్టోరీలను సంక్షిప్తంగా, ప్రభావవంతంగా రూపొందించాలని తెలిపారు. ఒక్కో అంశం ఒకటి లేదా రెండు పేజీలకు మించకుండా ఉండాలని, అందులో జిల్లా పరిస్థితి, ఎదురైన సమస్యలు, వాటి పరిష్కారానికి అనుసరించిన వ్యూహాలు, అమలు విధానం, సాధించిన ఫలితాలు స్పష్టంగా పొందుపరచాలని సూచించారు. ప్రతి కథనానికి ఆకర్షణీయమైన శీర్షికతో పాటు నాణ్యమైన హెచ్‌డీ ఫోటోలను జతచేయాలని కలెక్టర్ తెలిపారు. బుక్‌లెట్ తయారీ బాధ్యతలను పీడీ డీఆర్‌డీఏ, పీడీ మెప్మా ఆధ్వర్యంలో నిర్వహించాలని కలెక్టర్ సూచించారు. వ్యవసాయం, ఉద్యానవనం, సూక్ష్మ నీటిపారుదల, పశు సంవర్ధక, మత్స్యశాఖలకు సంబంధించిన ఉత్తమ విధానాలను సమన్వయం చేయాలని, మహిళా నర్సరీలు, కొత్త పంటల ప్రవేశపెట్టడం వంటి విజయగాథలను పొందుపరచాలని సూచించారు. భూగర్భజల శాఖ చేపట్టిన డిఫంక్ట్ బోర్‌వెల్ రీఛార్జ్ కార్యక్రమంతో పాటు పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల ఉత్తమ విధానాలను సేకరించాలని, అలాగే పంచాయతీరాజ్, ఆర్ అండ్ బి, హౌసింగ్ తదితర ఇంజినీరింగ్ శాఖలు తమ వినూత్న కార్యక్రమాల కథనాలను సిద్ధం చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఎక్సైజ్, కమర్షియల్ టాక్సెస్, రిజిస్ట్రేషన్స్, మైనింగ్, లీగల్ మెట్రాలజీ వంటి ఆదాయ వనరుల శాఖల వివరాలను జిల్లా రిజిస్ట్రార్ సమన్వయం చేయాలని, పరిశ్రమలు, ఫ్యాక్టరీలు, ఏపీఐఐసీకి సంబంధించిన వివరాలను కాలుష్య నియంత్రణ మండలి ద్వారా సేకరించాలని సూచించారు. మున్సిపాలిటీల్లో అమలవుతున్న స్వచ్ఛత కార్యక్రమాలు, స్వచ్ఛ భారత్ ఆధారిత ఉత్తమ విధానాలను మున్సిపల్ కమిషనర్లు సమన్వయం చేయాలని, పోలీసు శాఖ అమలు చేసిన వినూత్న కార్యక్రమాలను కూడా బుక్‌లెట్‌లో పొందుపరచాలని తెలిపారు. పర్యాటకం, గ్రీన్ ఎనర్జీ, దేవాదాయ శాఖలకు సంబంధించిన విశిష్ట కార్యక్రమాలకు కూడా ప్రాధాన్యత ఇవ్వాలని కలెక్టర్ సూచించారు. కలెక్టరేట్ తరఫున జిల్లా హెచ్‌ఆర్‌డీ, పీజీఆర్‌ఎస్, ఎక్స్‌పీరియన్స్ సెంటర్‌కు సంబంధించిన మూడు ప్రధాన ఉత్తమ కథనాలను ప్రత్యేకంగా రూపొందించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఉద్యోగుల నైపుణ్యాభివృద్ధి, ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ బలోపేతం, సిఎస్‌ఆర్ నిధులతో స్టార్టప్‌ల కోసం అభివృద్ధి చేస్తున్న ఎక్స్‌పీరియన్స్ సెంటర్ వంటి అంశాలను ఇందులో పొందుపరుస్తామని కలెక్టర్ వెల్లడించారు. జిల్లాలో అమలైన ఉత్తమ విధానాలు రాష్ట్ర స్థాయిలో ఆదర్శంగా నిలిచేలా నాణ్యమైన డాక్యుమెంటేషన్ సిద్ధం చేయాలని కలెక్టర్ ఆదేశించారు.

# ప్రజా సమస్యల పరిష్కారమే కూటమిప్రభుత్వ ధ్యేయం

**- తాసిల్దార్ సిద్దేశ్వర రావు.**





**రైల్వే కోడూరు జూన్ 22 రిపబ్లిక్ న్యూస్.:** ప్రజా సమస్యల పరిష్కారమే ప్రభుత్వ ద్వేయమని తాసిల్దార్ సిద్దేశ్వర రావు అన్నారు, మండల కేంద్రం ఓబులవారిపల్లె తాసిల్దార్ కార్యాలయంలో సోమవారం జరిగిన గ్రీవెన్స్ సమావేశంలో ఆయన ప్రజలు రైతులను ఉద్దేశించి ప్రసంగించారు,ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించి, వారికి సత్వర సేవలు అందించాలని సిద్ధేశ్వరరావు అధికారులకు సూచించారు, ప్రజా వినతుల స్వీకరణ కార్యక్రమంలో ఆయన సుమారు 50 అర్జీలను స్వీకరించారు. భూమి కొలతలు, ఇంటి స్థలాల సమస్యలు, ఆన్‌లైన్, మ్యూటేషన్, ఆధార్ కార్డు వివరాల సవరణ, కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాలు తదితర అంశాలకు సంబంధించిన వినతులు వచ్చినట్లు తెలిపారు.అర్జీలను సంబంధిత శాఖల అధికారులకు పంపించి, సమస్యల పరిష్కారానికి అవసరమైన చర్యలు చేపడతామని తహసీల్దార్ పేర్కొన్నారు. ప్రజలు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగకుండా వారి సమస్యలకు త్వరితగతిన పరిష్కారం చూపేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఆర్ఐ మల్లికార్జునరెడ్డి, సర్వేయర్ నాగలక్ష్మి కార్యాలయ సీనియర్,జూనియర్ అసిస్టెంట్లు విఆర్‌వోలు, ఓబులవారిపల్లి వీఆర్వో షేక్ భాను చిన్నవరంపాడు వీఆర్వో రాంబాబు నూకనపల్లె వీఆర్వో శంకర్ బొమ్మవరం వీఆర్వో అంబా రపు శ్రీనివాసులు, కార్యాలయ సిబ్బంది, అర్జీదారులు మరియు మండలంలోని పలు గ్రామాలకు చెందిన ప్రజలు రైతులు పాల్గొన్నారు.

# లారీ బస్సు డి ఇద్దరు మృతి

**16 మంది గాయాలు. - సర్కిల్ ఇన్స్పెక్టర్ డి శ్రీనివాసులు.**




**రైల్వే కోడూరు జూన్ 22 రిపబ్లిక్ న్యూస్.** పుల్లంపేట మండల పరిధిలోని ఉడుమువారిపల్లి గ్రామ సమీపంలో కడపచెన్నై ప్రధాన రహదారిపై ఆదివారం అర్ధరాత్రి ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. లారీ బస్సు ఢీకొన్న ఈ ప్రమాదంలో ఒక సంవత్సరం వయస్సు గల బాలుడు సంఘటన స్థలంలోనే మృతి చెందగా, చికిత్స పొందుతూ మరో బాలిక మృతిచెందింది. 17మంది ప్రయాణికులు గాయపడ్డారని పుల్లంపేట సబ్ ఇన్స్పెక్టర్ చిన్న రెడ్డప్ప తెలిపారు .పోలీసులు తెలిపిన వివరాల మేరకు, తిరుపతి నుంచి కడపకు వెళ్తున్న ఏపీ040341 నంబర్ గల ఏపీఎస్ఆర్టీసీ బస్సును, ఎర్రగుంట్ల నుంచి చెన్నై వైపు వెళ్తున్న ఏపీ04 యు బి0735 నంబర్ గల లారీ ఎదురుగా ఢీకొట్టింది. లారీ డ్రైవర్ నిద్రమత్తులో వాహనం నడపడం వల్ల ఈ ప్రమాదం జరిగినట్లు ప్రాథమికంగా భావిస్తున్నారు.ప్రమాదం తీవ్రతకు బస్సు కుడివైపు భాగం పూర్తిగా దెబ్బతింది. కుడివైపు కూర్చున్న ప్రయాణికుల్లో సుమారు 17మందికి గాయాలయ్యాయి. ప్రమాదంలో ఒక సంవత్సరం వయస్సు గల బాలుడు అక్కడికక్కడే మృతి చెందాడు.సమాచారం అందుకున్న పుల్లంపేట సీఐ, డి. శ్రీనివాసులు, ఎస్సై చిన్న రెడ్డప్ప సిబ్బంది వెంటనే సంఘటన స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. గాయపడిన వారిని పోలీసు జీపు, అంబులెన్సుల ద్వారా రాజంపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అనంతరం మెరుగైన వైద్య చికిత్స కోసం వారిని తిరుపతి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.చికిత్స పొందుతూ కె. జస్విక 16 సంవత్సరాల బాలిక రిమ్స్ ఆసుపత్రిలో మృతిచెందినట్లు వైద్యుల మేరకు పోలీసులు తెలిపారు. మిగిలిన క్షతగాత్రులకు చికిత్స కొనసాగుతోంది.ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. లారీ డ్రైవర్ నిర్లక్ష్యమే ప్రమాదానికి కారణమా అనే కోణంలో విచారణ కొనసాగుతోంది.సీఐ, డి. శ్రీనివాసులు, తెలిపారు.

# 'పల్స్ పోలియో'ను విజయవంతం చేయాలి

**జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్**




**శ్రీ సత్యసాయి /పుట్టపర్తి, జూన్ 22,(రిపబ్లిక్ న్యూస్):**జిల్లాలో నిర్వహించనున్న పల్స్ పోలియో కార్యక్రమాన్ని అన్ని శాఖల అధికారులు సమన్వయంతో, సమిష్టిగా పనిచేసి విజయవంతం చేయాలని శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని పీజీఎస్ హాలులో పల్స్ పోలియో జిల్లా టాస్క్ ఫోర్స్ కమిటీ సమావేశం ఆయన అధ్యక్షతన నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 28న జిల్లాలోని ఐదేళ్లలోపు పిల్లలందరికీ తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని సూచించారు. కార్యక్రమం సజావుగా సాగేందుకు జూన్ 27 నుంచి 30వ తేదీ వరకు నిరంతర విద్యుత్ సరఫరా అందించాలని విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు. ఆదివారం అయినప్పటికీ పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలను పోలియో బూత్‌లుగా వినియోగించేలా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు.ప్రయాణాల్లో ఉండే చిన్నారులకు కూడా పోలియో చుక్కలు అందేలా ట్రాన్సిట్ బూత్‌ల వద్ద ఉదయం వేళల్లో బస్సులను కొద్దిసేపు నిలిపి, సిబ్బంది చుక్కలు వేసేందుకు రవాణా శాఖ సహకరించాలని సూచించారు. జూన్ 27న గ్రామాల్లో దండోరా ద్వారా విస్తృత ప్రచారం నిర్వహించి ప్రజల్లో అవగాహన కల్పించాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు.
సమావేశంలో జాయింట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్, డీఆర్ఓ కొండయ్య, ఎస్‌డీసీ విజయకుమారి, డీఆర్డీఏ పీడీ నరసయ్య, డీఎంహెచ్‌వో డాక్టర్ ఫైరోజా బేగం, ఇన్‌చార్జి డీఐవో డాక్టర్ చెన్నారెడ్డి, డీపీహెచ్‌ఎన్‌వో వీరమ్మ, ఎస్‌వో కళాధర్, ఐసీడీఎస్ పీడీ ప్రమీలమ్మ, డీపీవో సమత, సీహెచ్‌వో వన్నప్ప తదితరులు పాల్గొన్నారు.

# రైతులను ఇబ్బంది పెడితే చర్యలు

**యూరియా ఎమ్మార్పీ ధరలకే అమ్మాలి -వ్యవసాయశాఖ మంత్రి అచ్చెన్నాయుడు హెచ్చరిక**

**అమరావతి,జూన్ 22,(రిపబ్లిక్ న్యూస్):** రైతులను ఇబ్బంది పెడితే డీలర్లపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని, కంపెనీలపై కూడా చర్యలు తీసుకుంటామని వ్యవసాయశాఖ మంత్రి అచ్చెన్నాయుడు హెచ్చరించారు. సోమవారం రాష్ట్ర సచివాలయంలో ఖరీఫ్-2026 ఎరువుల లభ్యత, పంపిణీపై మంత్రి సమీక్ష నిర్వహించారు. వ్యవసాయశాఖ అధికారులు, ఎరువుల కంపెనీ, అసోషియేషన్ సభ్యులతో సమావేశమయ్యారు. యూరియా, డీఏపీతో కాంప్లెక్స్ ఎరువుల బలవంతపు విక్రయాలు ఆపాలన్నారు. రైతులకు అవసరమైన ఎరువులనే అందించాలని స్పష్టం చేశారు. రాష్ట్రంలో అవసరమైన మేర కన్నా అధిక ఎరువుల నిల్వలు అందుబాటులో ఉన్నాయని మంత్రి చెప్పారు. యూరియా సరఫరాలో ఎలాంటి కొరత లేకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఎరువుల బుకింగ్ యాప్ నిర్వహణ సజావుగా ఉండాలన్నారు.

# జోగిపేట బైక్ మెకానిక్ అసోసియేషన్ నాయకులు పలు అధికారులను కలిసి సన్మానించి అభినందనలు తెలియజేశారు





**సంగారెడ్డి ప్రతినిధి జూన్ 22( ప్రజా రిపబ్లిక్ న్యూస్ )**

అందోల్ జోగిపేట మున్సిపల్ పరిధిలో మున్సిపల్ చైర్మన్ కృష్ణారెడ్డి వైస్ చైర్మన్ ఆకుల సత్యనారాయణ( చిట్టిబాబు) జోగుపేట నూతన ఎస్సై బాధ్యతలు చేపట్టిన జి శ్రీకాంత్ లను కలిసి శాలువాతో సత్కరించి అభినందనలు తెలియజేసిన బైక్ మెకానిక్ అసోసియేషన్ నాయకులు

ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్షులు మల్లేశం మాట్లాడుతూ అందోల్ జోగిపేటలో పలు అధికారులు కలిసి శాలువాలతో సత్కరించి అభినందన తెలియజేయడంతో చాలా సంతోషంగా భావిస్తున్నాం ఎందుకంటే మున్సిపల్ పరిధిలో ప్రజలు పడుతున్న సమస్యలపై తక్షణమే స్పందిస్తూ ప్రజలకు సమస్యలు లేకుండా చూడాల్సిన బాధ్యత మీపై ఉందని వారికి విన్నవించడం జరిగింది . దానికి వారు సానుకూలంగా స్పందిస్తూ ప్రజలకు ఇలాంటి సమస్యలు లేకుండా చూస్తామని చెప్పడం జరిగింది అదేవిధంగా జోగపేట సబ్ ఇన్స్పెక్టర్ గా నూతనంగా బాధ్యతలు చేపట్టిన జి శ్రీకాంత్ ను కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియపరచాలి జోగిపేట ప్రాంతంలో రోడ్డు భద్రత నియమాలను అందరూ పాటించే విధంగా ముందుకు సాగాలని ప్రజలతో మంచి స్నేహ సంబంధంతో కలిసి మెలిసి ఉండి మరి ఇంకెంతో ఉన్నతమైన పదవులు చేపట్టాలని వారు చెప్పడం జరిగింది ఈ కార్యక్రమంలో బైక్ మెకానిక్ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ షేక్ గౌస్ యూనియన్ నాయకులు నవీన్ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు

# కాంగ్రెస్ బిజెపి లు బిసి రిజర్వేషన్ల వ్యతిరేక పార్టీలు.

### బహుజన ఉద్యమం బలోపేతం వల్లనే బిసి లకు రాజ్యాధికారం సాధ్యం -బీఎస్పీ ఛీఫ్ జోన్ ఇంచార్జ్ అడ్వకేట్ నిషాని రామచంద్రం

**సంగారెడ్డి ప్రతినిధి జూన్ 22( ప్రజా రిపబ్లిక్ న్యూస్ )**

కాంగ్రెస్ బిజెపి లు బిసి రిజర్వేషన్ల వ్యతిరేక పార్టీలు అని బహుజన ఉద్యమం వల్లనే బిసిలకు జనాభా దామాషా న రిజర్వేషన్లు, రాజ్యాధికారం సాధ్యమని బహుజన్ సమాజ్ పార్టీ ఛీఫ్ జోన్ ఇంచార్జ్ అడ్వకేట్ నిషాని రామచంద్రం అన్నారు. ఈ రోజు జహీరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం ముఖ్య కార్యకర్తల సమావేశం కి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జహీరాబాద్ పార్లమెంట్ పరిది లో ఉన్న అన్ని అసెంబ్లీ లను రివ్యూ చేశారు. ఈ నెల చివరి వరకు పార్లమెంట్ పరిధిలోని అన్ని అసెంబ్లీ నియోజకవర్గాల కమిటీలను పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంకి పార్లమెంటు ఇంచార్జ్ రోహిదాస్ అధ్యక్షత వహించగా జోన్ ఇంచార్జ్ గైని గంగాధర్ ప్రత్యేక అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా అడ్వకేట్ నిషాని రామచంద్రం మాట్లాడుతూ రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ నాటీ కాలం లో రాజ్యాంగ రచన కమిటీ కి బాబాసాహేబ్ అంబేడ్కర్ ని ఎన్నిక కాకుండా కుట్ర చేసింది. బెంగాల్ నుండి ఎన్నిక అయితే ఆయన గెలిచిన ప్రాంతం ని పాకిస్తాన్ లో కలిపిన దుర్మార్గం అయిన పార్టీ కాంగ్రెస్ అని అన్నారు. నేడు కేంద్రం లో అధికారంలో ఉన్న బిజెపి పార్టీ రాజ్యాంగాన్ని రద్దు చేయాలని కుట్ర చేస్తోందని ఆరోపించారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో



కాంగ్రెస్ బిజెపి లను ఓడించాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ బిజెపి ల వల్లనే బిసి లకు నలబై మూడు ఏండ్ల పాటు ఏ రంగం లో రిజర్వేషన్లు అమలు కాలేవని అన్నారు. బీఎస్పీ వ్యవస్థాపకుడు మాన్యవర్ కాన్షీరామ్ గారి పోరాటం వల్లనే బిసి లకు 27% రిజర్వేషన్లు అమలయ్యాయని అన్నారు. నేడు ప్రయివేటీకరణ పేరుతో రాజ్యాంగం కల్పించిన రిజర్వేషన్లు హక్కులను బిజెపి ప్రభుత్వం బహుజనులకు దూరం చేస్తుందన్నారు. బహుజన ఉద్యమాన్ని బలోపేతం చేయడానికి గ్రామాల్లో ప్రజలను భాగస్వామ్యం చేయాలని పిలుపునిచ్చారు. పూలే అంబేడ్కర్ సిద్దాంత ఆధారంగా నే ప్రజల ఆకాంక్షలను నెరవేర్చాలని పిలుపునిచ్చారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలమైందని మండిపడ్డారు. కాంగ్రెస్ బిజెపి బిఆర్ఎస్ లు ఒక్క తాను ముక్కలే అని అన్నారు. బహుజన ఉద్యమం వల్ల అమ్ముడు పోని సమాజం తయారవుతుంది అన్నారు. అమ్ముడు పోని ప్రజలు మాత్రమే మహానీయుల ఆశయాలు నెరవేరుస్తారని అన్నారు. సమాజంలో బాదిత కులాలకు బహుజన ఉద్యమం లో భాగస్వామ్యం కల్పించి రాజకీయ చైతన్యం పెంచి రాజ్యాధికారం సాధించాలని పిలుపునిచ్చారు. బహుజన్ సమాజ్ పార్టీ జాతీయ అధ్యక్షులు బెహన్ కుమారి మాయావతి గారు మాత్రమే మన నాయకురాలు అని ప్రజలకు తెలియచెప్పాలి అని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. సర్వజన హితాయ సర్వజన సుఖాయ అనే నినాదంతో సమాజంలో అన్ని వర్గాలకు సమాన అవకాశాలు కల్పించడం బిఎస్పీ ఉద్దేశం అని అన్నారు. కామారెడ్డి జిల్లాలో ఉన్న నాలుగు అసెంబ్లీ నియోజకవర్గాలకు ప్రత్యేక ఇంచార్జ్ లుగా పార్లమెంట్ ఇంచార్జ్ నీరడి ఈశ్వర్ కి బాన్సువాడ , రోహిదాస్ కి జుక్కల్ , జిల్లా అద్యక్షులు హరిలాల్ కి ఎల్లారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి సురేష్ కి కామారెడ్డి అసెంబ్లీ లను కేటాయించారు. ఈ సమావేశంలో పార్లమెంట్ ఇంచార్జి ఇబ్బుత్ వార్ రోహిదాస్ , జిల్లా అధ్యక్షుడు మాలోత్ హరిలాల్ , ప్రధాన కార్యదర్శి దుంపల సురేష్ , కామారెడ్డి అసెంబ్లీ అధ్యక్షుడు నత్తి జీవన్ , దుబ్బాక రాజు తదితరులు పాల్గొన్నారు.

# ప్రాజెక్టు కోసం భూములు త్యాగం చేశాం

### 8 ఏళ్లుగా నష్టపరిహారం కోసం నిరీక్షణ -భూనిర్వాసితుల ఆవేదన .. కలెక్టర్‌కు వినతిపత్రం





**అనంతపురం కలెక్టరేట్ , జూన్ 22,(రిపబ్లిక్ న్యూస్):**

జీడిపల్లిబీటీపీకుందుర్పి ఎత్తిపోతల పథకం కోసం భూములు కోల్పోయిన రైతులకు మిగిలిన నష్టపరిహారాన్ని తక్షణమే చెల్లించాలని జీడిపల్లిబీటీపీకుందుర్పి ఎత్తిపోతల పథకం భూనిర్వాసితుల పోరాట కమిటీ డిమాండ్ చేసింది. సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో జాయింట్ కలెక్టర్ విష్ణుచరణ్‌కు భూనిర్వాసితులు వినతిపత్రం అందజేసి తమ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కమిటీ అధ్యక్షుడు చంద్రశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ 2018లో జీడిపల్లిబీటీపీకుందుర్పి ఎత్తిపోతల పథకం కోసం సుమారు 1,400 ఎకరాల భూమిని రైతులు ప్రభుత్వానికి అప్పగించారని తెలిపారు. అనంతరం గత ప్రభుత్వ హయాంలో 600 ఎకరాలకు సంబంధించి రూ. 75 కోట్ల మేర నష్టపరిహారం చెల్లించినప్పటికీ, మిగిలిన సుమారు 700 ఎకరాలకు చెందిన రైతులకు ఇప్పటికీ పరిహారం అందలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఎనిమిదేళ్లు గడుస్తున్నా అధికారులు జాప్యం చేస్తుండటం పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. కమిటీ ప్రధాన కార్యదర్శి సోమర రాహుల్ మాట్లాడుతూ ప్రాజెక్టు పూర్తికావాలనే ఉద్దేశంతో రైతులు తమ అరకొర పొలాలను కూడా త్యాగం చేశారని, నష్టపరిహారం అందకపోవడంతో భూనిర్వాసితులు ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటూ, కుటుంబాలు మానసిక వేదనకు గురవుతున్నాయని తెలిపారు. మిగిలిన రైతులకు వెంటనే నష్టపరిహారం చెల్లించి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆపిలేపల్లి, మండలపల్లె గ్రామాలకు చెందిన భూనిర్వాసితులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అర్హులైన పౌరులందరినీ సర్ లో భాగస్వామ్యం చేయాలి

### -జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్

**మెదక్ జిల్లా ప్రతినిధి జూన్ 22( ప్రజా రిపబ్లిక్ న్యూస్)**

జిల్లాలో అర్హులైన పౌరులందరూ ఈ ప్రత్యేక సమగ్ర సవరణ (సర్) కార్యక్రమాశీ లో భాగస్వామ్యం చేయాలని, ఓటరు జాబితాలో తమ పేరును సరిచూసుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ప్రతిమా సింగ్ తెలిపారు. ఓటరు జాబితా సవరణ కార్యక్రమంపై గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలతో సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడుతూ, తప్పులు లేని ఓటరు జాబితా రూపొందించేందుకు అందరూ సహకరించాలని సూచించారు. స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ కార్యక్రమం ఈ నెల జూన్ 25 నుండి జూలై 24 వరకు



జరుగుతుందని తెలిపారు. గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలు ప్రతి పోలింగ్ బూత్ కేంద్రానికి ఒక బూత్ ప్రతినిధిని నియమించి వివరాలు అందించాలన్నారు. బూత్ స్థాయి అధికారులు (బి ఎల్ ఓ లు) ఇంటింటికి వెళ్లి సర్వే నిర్వహిస్తారని, అర్హులైన ప్రతి ఒక్కరూ వారికి అవసరమైన వివరాలు అందించాలని కోరారు. ఓటరు జాబితాలో పేరు చేర్చడం, తొలగించడం, సవరణలు చేయడం వంటి వెబ్‌సైట్ ద్వారా లేదా



ఆన్‌లైన్‌లో కూడా చేసుకోవచ్చని తెలిపారు. అలాగే ఓటరు హెల్ప్‌లైన్ యాప్ ద్వారా కూడా దరఖాస్తులు చేసుకోవచ్చన్నారు.

# ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ. -ముక్కా వరలక్ష్మి.





**రైల్వే కోడూరు జూన్ 22 రిపబ్లిక్ న్యూస్.**



పెనగలూరు మండలం సింగారెడ్డిపల్లి గ్రామానికి చెందిన మంజుల రత్నమ్మకు 25 వేల 400 రూపాయల ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కును కూడా చైర్మన్ రైల్వే కోడూరు తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు రూపానంద రెడ్డి సతీమణి తెలుగుదేశం పార్టీ నాయకురాలు ముక్కా వరలక్ష్మి సోమవారం పంపిణీ చేయడం జరిగినది, అలాగే కొత్త సింగనమల గుండ్లూరు లక్ష్మీనరసింహకు 43,759 చెక్కును ఓబిలి కట్ట పద్మావతికి 37,873 రూపాయలు చెక్కును అదే గ్రామానికి చెందిన కాళీ రాజేంద్రప్రసాద్ కు 53,734 రూపాయల చెక్కును పెనగలూరు మండలం నల్లపురెడ్డి పల్లి దళితవాడకు చెందిన ఒప్పత్తూరు దేవికి 77,900 చెక్కును అదే గ్రామానికి చెందిన కుండల స్వర్ణలతకు 50 వేల వేల 348 రూపాయల చెక్కును పెనగలూరు మండలం నారాయణ నెల్లూరు వెలగచర్ల రామిరెడ్డి గారి కృష్ణప్రియకు 40786రూపాయలు చెక్కును అదే గ్రామానికి చెందిన అలివేలు సుబ్బ నరసయ్యకు 2040 చెక్కును అదే గ్రామానికి చెందిన పసుపులేటి వెంగమ్మ చనిపోవడంతో వెంగయ్యకు 68,862, వేల రూపాయల చెక్కును పెనగలూరు గ్రామానికి చెందిన బంట్రోతు బుజ్జమ్మకు 40 వేల రూపాయల చెక్కును కొత్త సింగనమాలకు చెందిన పి వెంకట అనిల్ కుమార్ కి 1,32, 466 వేల రూపాయల చెక్కును పంపిణీ చేయడం జరిగినది, అదే మండలానికి చెందిన ఈటమారపురం పంచాయతీ మూగవారిపల్లి గ్రామానికి చెందిన బత్తిన వెంకటరెడ్డికి 66, 695 రూపాయల చెక్కును వారి స్వగృహం నందు పంపిణీ చేయడం జరిగినది ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆర్వో శ్రీధర్, తెలుగుదేశం నాయకురాలు వరలక్ష్మి మాట్లాడుతూ పేదరికంలో ప్రజలు అనారోగ్య సమస్యల వల్ల ఉన్నత వైద్యం చేయించుకోలేక ఇబ్బంది పడుతున్న తరుణంలో ప్రభుత్వం వారి వైద్య ఖర్చులకు గాను ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి కొంత డబ్బును మంజూరు చేయడం జరిగినది అన్నారు ఈ కార్యక్రమంలో పలువురు అధికారులు ఎన్ డి ఏ కూటమి నాయకులుకార్యకర్తలు పాల్గొన్నారు,

# నంద్యాల-గిద్దలూరు రహదారిపై స్తంభించిన రాకపోకలు






**మహానంది, జూన్ 22, (రిపబ్లిక్ న్యూస్)** మహానంది మండలం బోయలకుంట్ల మెట్ట వద్ద నంద్యాల-గిద్దలూరు రహదారిపై రాకపోకలు స్తంభించాయి. సోమవారం రాత్రి ఈదురు గాలులు, ఉరుములు, మెరుపులతో కురిసిన వర్షంతో రహదారిపై భారీ వృక్షం అడ్డంగా కూలింది. దీంతో 2 కిలోమీటర్ల వరకు గంట పాటు వాహనాల రాకపోకలు స్తంభించాయి. ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. మహానంది రోడ్డు విభాగం సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టారు.

# వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్ గా బాధ్యతలు చేపట్టిన సిహెచ్ శ్యామరాజ్ నాయక్





**మహానంది, జూన్ 22, (రిపబ్లిక్ న్యూస్)** మహానందిలోని ఆచార్య ఎన్జీ రంగా వ్యవసాయ కళాశాల అసోసియేట్ దీనుగా బాధ్యతలు స్వీకరించిన సిహెచ్ శ్యామ్ రాజు నాయక్. ఈయన అంతకుముందు ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానము లాంగ్ ఫారం గుంటూరు నందు ప్రధాన శాస్త్రవేత్తగా, ఫిజియాలజీ విభాగంలో పనిచేస్తూ పదోన్నతి పై అసోసియేట్గా మహానంది వ్యవసాయ కళాశాలలో బాధ్యతలు స్వీకరించినట్లు తెలిపారు. 2006 వరకు సహాయ ఆచార్యులుగా బాధ్యతలు నిర్వహించి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లోని ఆచార్య ఎన్జీరంగా వ్యవసాయ విద్యాలయాలలో వివిధ హోదాలలో పని చేసినట్లు తెలిపారు. అనంతరం ఆయన సిబ్బందిని అనుసరించి మాట్లాడుతూ మనందరం కలిసికట్టుగా కళాశాల అభివృద్ధికి తోడ్పడి ముందుకు సాగాలని, ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. అనంతరం కళాశాల అధ్యాపకులు తదితరులు స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలియజేశారు.

# మహానంది మండలంలో ఈదురుగాలితో కూడిన భారీ వర్షం



**మహానంది, జూన్ 22, (రిపబ్లిక్ న్యూస్)**

మహానంది మండలం తిమ్మాపురం, బుక్కాపురం, మహానంది, గాజులపల్లె, తమ్మడపల్లె మండలంలోని పలు గ్రామాల్లో ఈదురు గాలులతో కూడిన భారీ వర్షం కురుస్తోంది. ఉదయం సాయంత్రం వరకు భానుడు ఉష్ణోగ్రతలకు అల్లాడిన ప్రజలు సాయంత్రం వర్షం కురవడంతో ఒకింత ఉపశమనం పొందారు. తిమ్మాపురం గ్రామంలో ఈదురు గాలులతో కూడిన భారీ వర్షం కురిసింది. గత వారం రోజులుగా ఉక్కపోతతో అల్లాడిన ప్రజలకు ఈ వర్షం ఊరటం ఇచ్చింది. ఒకింత ఉపశమనం పొందారు. రైతన్నలకు ఈ వాన కురవడంతో పొలం పనులకు ఒకింట ఉపయోగం అని ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

# పోలియో రహిత సమాజ పరిరక్షణకు
# ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు తప్పనిసరి

**జూన్ 28 నుంచి పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి**

**డయేరియా, డెంగ్యూ, మలేరియా నివారణపై ప్రత్యేక దృష్టి సారించాలి**

**జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి**






**నంద్యాల బ్యూరో, జూన్ 22 (రిపబ్లిక్ న్యూస్):** దేశంలో పోలియో వ్యాధి పూర్తిగా నిర్మూలన సాధించినప్పటికీ, పొరుగు దేశాల్లో ఇంకా పోలియో కేసులు నమోదవుతున్న నేపథ్యంలో భవిష్యత్తులో వ్యాధి తిరిగి వ్యాపించకుండా అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి తెలిపారు. సోమవారం కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాలులో ప్రజా సమస్యల స్వీకరణ అనంతరం పల్స్ పోలియో కార్యక్రమం, డయేరియా నివారణ చర్యలు, వర్షాకాలంలో తలెత్తే అంటువ్యాధుల నియంత్రణపై అధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. జాయింట్ కలెక్టర్ సూరజ్ ధనుంజయ్ డిఆర్ఓ రామునాయక్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జూన్ 28న నిర్వహించనున్న పల్స్ పోలియో కార్యక్రమాన్ని జిల్లాలో వంద శాతం విజయవంతం చేసేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆమె ఆదేశించారు. దాదాపు మూడు దశాబ్దాలుగా దేశవ్యాప్తంగా పల్స్ పోలియో కార్యక్రమం నిర్వహిస్తున్నామని, ప్రస్తుతం దేశం పోలియో రహితంగా ఉన్నప్పటికీ ఆఫ్ఘనిస్తాన్, పాకిస్తాన్, నైజీరియా వంటి దేశాల్లో ఇంకా పోలియో కేసులు నమోదవుతున్నందున ప్రతి సంవత్సరం ప్రత్యేక రక్షణ చర్యగా పోలియో చుక్కల కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జూన్ 28వ తేదీ ఆదివారం మొదటి రోజు పోలియో బూత్ల ద్వారా పిల్లలకు పోలియో చుక్కలు వేయనున్నామని, అదే రోజున 90 నుంచి 95 శాతం మంది పిల్లలను కవర్ చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని పేర్కొన్నారు. అనంతరం జూన్ 29, 30 తేదీలలో ఇంటింటికీ తిరిగి మిగిలిపోయిన పిల్లలకు పోలియో చుక్కలు అందజేస్తామని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో జననం నుండి ఐదేళ్లలోపు వయస్సు కలిగిన ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు అందేలా సమగ్ర ప్రణాళిక రూపొందించినట్లు కలెక్టర్ వెల్లడించారు. కార్యక్రమం కోసం దాదాపు మూడు లక్షల వ్యాక్సిన్ డోసులను సిద్ధం చేసి అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు పంపిణీ చేస్తున్నామని, వ్యాక్సిన్ నాణ్యత దెబ్బతినకుండా కోల్డ్ చైన్ వ్యవస్థను పటిష్టంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. కార్యక్రమం విజయవంతం కోసం మెడికల్ ఆఫీసర్లు, తహసీల్దార్లు, ఎంపీడీవోలు, ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎంలు, అంగన్వాడీ సిబ్బంది, సూపర్వైజర్లతో మండల, గ్రామ స్థాయిల్లో సమావేశాలు నిర్వహించి తగిన మార్గదర్శకాలు జారీ చేసినట్లు తెలిపారు. విద్య, ఐసీడీఎస్, పంచాయతీరాజ్, డ్వామా, డీఆర్డీఏ తదితర శాఖలను భాగస్వామ్యం చేసి వంద శాతం లక్ష్య సాధనకు కృషి చేయాలని సూచించారు. జిల్లా వ్యాప్తంగా 1320 పోలియో బూత్లు, 44 ట్రాన్సిట్ పాయింట్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. దాదాపు 4 వేల మంది సిబ్బందికి శిక్షణ అందించామని, వలస కూలీలు నివసించే ప్రాంతాలు, ఇటుక బట్టీలు, నిర్మాణ ప్రదేశాలు, ఫ్యాక్టరీలు, పట్టణ మురికివాడలను ప్రత్యేకంగా గుర్తించి అక్కడ పిల్లలు ఎవరూ మిస్ కాకుండా మొబైల్ బృందాలను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. బస్ స్టాండ్లు, రైల్వే స్టేషన్లు వంటి రద్దీ ప్రాంతాల్లో ప్రత్యేక కేంద్రాలు ఏర్పాటు చేసి ప్రయాణికుల పిల్లలకు కూడా పోలియో చుక్కలు అందించాలని అధికారులను ఆదేశించారు. పాఠశాలల నోటీస్ బోర్డులు, గ్రామ సభలు, ప్రచార కార్యక్రమాల ద్వారా ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలని సూచించారు. పోలియో కార్యక్రమంలో నమోదయ్యే వివరాలను వెంటనే యాప్లో నమోదు చేస్తూ రియల్ టైమ్ డేటా అప్డేషన్ చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. క్షేత్రస్థాయిలో పని చేయడమే కాకుండా రికార్డులను కూడా సకాలంలో నవీకరించడం ద్వారా ఖచ్చితమైన కవరేజ్ శాతం తెలుసుకోవచ్చని, మిగిలిన పిల్లలను ప్రత్యేక మాప్-అప్ రౌండ్ల ద్వారా కవర్ చేయవచ్చని తెలిపారు.

**డయేరియా, డెంగ్యూ, మలేరియా నివారణపై ప్రత్యేక దృష్టి సారించాలి**

వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని డయేరియా నియంత్రణ చర్యలను మరింత ముమ్మరం చేయాలని కలెక్టర్ సూచించారు. ఐదేళ్లలోపు పిల్లల్లో డైరియా వల్ల ఎలాంటి మరణాలు సంభవించకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జిల్లా వ్యాప్తంగా ఓఆర్ఎస్ ప్యాకెట్ల పంపిణీ, ఓఆర్ఎస్ కార్నర్ల ఏర్పాటు, ఇంటి వద్దే ఓఆర్ఎస్ ద్రావణం తయారీపై ప్రజలకు అవగాహన కల్పించాలని పేర్కొన్నారు. డీహైడ్రేషన్ లక్షణాలు కనిపించిన వెంటనే పిల్లలకు ఓఆర్ఎస్ అందించి అవసరమైతే ఆసుపత్రులకు తరలించాలని సూచించారు. తాగునీటి పైప్లైన్లలో లీకేజీలు, డ్రైనేజీ సమస్యలను వెంటనే గుర్తించి సరిచేయాలని, కలుషిత నీటి వల్ల వ్యాధులు వ్యాపించకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో పారిశుధ్య నిర్వహణకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, బహిరంగ మలవిసర్జన నివారణకు చర్యలు చేపట్టాలని సూచించారు. వర్షాల కారణంగా దోమల ఉధృతి పెరిగే అవకాశం ఉన్నందున మలేరియా, డెంగ్యూ వ్యాధుల నివారణకు విస్తృత ప్రచారం నిర్వహించాలని తెలిపారు. అవసరమైన చోట ఫాగింగ్, యాంటీ లార్వల్ స్ప్రేయింగ్ చేపట్టి దోమల పెరుగుదలను అరికట్టాలని ఆదేశించారు. అదేవిధంగా కలుషితమైన లేదా నిల్వ ఉంచిన ఆహార పదార్థాల వినియోగం వల్ల వాంతులు, విరేచనాలు వంటి సమస్యలు తలెత్తే అవకాశం ఉందని హెచ్చరించారు. ప్రజలు తాజా ఆహారాన్ని మాత్రమే తీసుకోవాలని, ఆహార భద్రతా ప్రమాణాలు పాటించాలని సూచించారు. జిల్లాలో పోలియో, డయేరియా, డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధుల నియంత్రణలో అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి ప్రజారోగ్య పరిరక్షణకు కట్టుబడి ఉండాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి అధికారులను ఆదేశించారు. అదేవిధంగా కలుషితమైన లేదా నిల్వ ఉంచిన ఆహార పదార్థాల వినియోగం వల్ల వాంతులు, విరేచనాలు వంటి సమస్యలు తలెత్తే అవకాశం ఉందని హెచ్చరించారు. ప్రజలు తాజా ఆహారాన్ని మాత్రమే తీసుకోవాలని, ఆహార భద్రతా ప్రమాణాలు పాటించాలని సూచించారు. జిల్లాలో పోలియో, డయేరియా, డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధుల నియంత్రణలో అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి ప్రజారోగ్య పరిరక్షణకు కట్టుబడి ఉండాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి అధికారులను ఆదేశించారు. అనంతరం పోలియో నివారణ గోడపత్రికను కలెక్టర్, జాయింట్ కలెక్టర్, డిఆర్ఓ సంబంధిత వైద్య అధికారులు ఆవిష్కరించారు

## ఎస్ఐఆర్ ప్రక్రియను పటిష్టంగా పూర్తి చేయాలి

**యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వేను త్వరితగతిన పూర్తి చేయాలి -జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**



**నంద్యాల బ్యూరో, జూన్ 22 (రిపబ్లిక్ న్యూస్):** ఓటర్ల జాబితా సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియను నాణ్యతా ప్రమాణాలతో పటిష్టంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని పీజీఆర్ఎస్ హాల్లో నిర్వహించిన ప్రజా పరిష్కార వేదిక కార్యక్రమం అనంతరం ఎస్ఐఆర్, యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వే పురోగతిపై జిల్లా స్థాయి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ సూరజ్ ధనుంజయ్, జిల్లా రెవెన్యూ అధికారి రాము నాయక్, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు నిర్వహిస్తున్న ఓటర్ల జాబితా సమగ్ర సవరణ ప్రక్రియ అత్యంత కీలకమైందని పేర్కొన్నారు. ప్రతి అర్హుడైన ఓటరు పేరు జాబితాలో నమోదయ్యేలా, అర్హత లేని పేర్లు తొలగించేలా బూత్ స్థాయిలో క్షేత్రస్థాయిలో సమగ్రంగా పరిశీలనలు నిర్వహించాలని సూచించారు. ఎస్ఐఆర్ ప్రక్రియలో ఎటువంటి నిర్లక్ష్యం లేకుండా అధికారులు ప్రత్యేక శ్రద్ధతో పనిచేయాలని ఆదేశించారు. బూత్ లెవల్ అధికారులకు (బీఎల్ఓలు) ఎలాంటి ఇతర విధులు కేటాయించకుండా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. బీఎల్ఓలకు అత్యవసర పరిస్థితుల్లో సెలవుల మంజూరుకు సంబంధించి స్పష్టమైన విధానాన్ని పాటించాలని సూచించారు. ఒక రోజు సెలవు అవసరమైతే ఎంపీడీవో, రెండు రోజుల సెలవులకు అసిస్టెంట్ ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారి (ఏఈఆర్ఓ), మూడు రోజులకుపైగా సెలవులు అవసరమైతే ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారి (ఈఆర్ఓ) అనుమతి తప్పనిసరిగా పొందాలని కలెక్టర్ తెలిపారు. అదేవిధంగా బీఎల్ఓలుగా పనిచేస్తున్న ఉద్యోగులు బదిలీ అయినా, పదవీ విరమణ చేసినా లేదా ఇతర కారణాల వల్ల విధులు నిర్వర్తించలేని పరిస్థితి ఏర్పడినా, వారిని వెంటనే రిలీవ్ చేసి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఎస్ఐఆర్ ప్రక్రియ నిరంతరాయంగా కొనసాగేందుకు అన్ని చర్యలు తీసుకోవాలని సూచించారు.

**యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వేను వేగవంతం చేయాలి**

యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వేకు సంబంధించిన ప్రాథమిక వివరాలను ఈ నెల 18వ తేదీన ప్రచురించడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. అనంతరం జూన్ 19వ తేదీ నుంచి ప్రజల అభ్యంతరాలు, సూచనలు, సవరణల కోసం ఓపెన్ ఫోరమ్ ద్వారా దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రత్యేకంగా కుల వివరాలకు సంబంధించిన సవరణలు, అభ్యంతరాలు, ఫిర్యాదులను జూన్ 19వ తేదీ నుంచి 26వ తేదీ వరకు స్వీకరిస్తున్నామని తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకుని తమ కుటుంబ వివరాలు, సామాజిక వర్గ సమాచారం, ఇతర అంశాల్లో ఏవైనా పొరపాట్లు ఉంటే సరిదిద్దుకునేందుకు ముందుకు రావాలని కోరారు. సర్వే ప్రక్రియను నిర్దేశిత గడువులోపు పూర్తి చేయడంతో పాటు, అందిన ప్రతి దరఖాస్తును పారదర్శకంగా పరిశీలించి అర్హత మేరకు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు కలెక్టర్ ఆదేశించారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన సహాయ సహకారాలు అందించాలని సూచించారు.

## జూలై 1లోపు జలధార - జలహారతి పెండింగ్ పనులు పూర్తి చేయాలి

**పనుల నాణ్యత, నివేదికల ఖచ్చితత్వంపై ప్రత్యేక దృష్టి సారించాలి -జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**





**నంద్యాల బ్యూరో, జూన్ 22( రిపబ్లిక్ న్యూస్)** జలధార-జలహారతి కార్యక్రమం కింద చేపట్టిన పనులను జూలై 1వ తేదీకి ముందుగానే పూర్తి చేసి లక్ష్యాలను సాధించాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టర్ క్యాంప్ కార్యాలయం నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జలధార-జలహారతి కార్యక్రమ పురోగతి, పెండింగ్ పనులు, థర్డ్ పార్టీ వెరిఫికేషన్, సక్సెస్ స్టోరీల తయారీ తదితర అంశాలపై ఎంపీడీఓలు, డ్వామా అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో జలధార-జలహారతి కింద మొత్తం 2,103 పనులు మంజూరు కాగా, ఇప్పటివరకు 1,587 పనులు పూర్తయ్యాయని, ఇంకా 516 పనులు పెండింగ్లో ఉన్నాయని తెలిపారు. జూలై మొదటి వారంలో వర్షాలు కురిసే అవకాశం ఉన్న నేపథ్యంలో మిగిలిన పనులను అత్యవసరంగా పూర్తి చేసేందుకు ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలని ఆదేశించారు. జల్ సంచయ్ - జల్ భాగీదారి కార్యక్రమం కింద ఎన్ఆర్ఈజీఎస్ ద్వారా చేపట్టిన వాటర్ కన్జర్వేషన్ నిర్మాణాలపై కేంద్ర జల కమిషన్ బృందం థర్డ్ పార్టీ వెరిఫికేషన్ నిర్వహిస్తోందని తెలిపారు. ఆన్లైన్లో అప్లోడ్ చేసిన ఫోటోలు, క్షేత్రస్థాయిలో ఉన్న నిర్మాణాలకు సరిపోతున్నాయా లేదా అన్న విషయాన్ని అధికారులు పరిశీలిస్తున్నారని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం తరపున ఇంటెలిజెన్స్ విభాగంతో పాటు ప్రత్యేక థర్డ్ పార్టీ బృందాలు కూడా పనులను నిశితంగా పరిశీలిస్తున్నాయని పేర్కొన్నారు. పనులను త్వరగా పూర్తి చేయాలనే ఉద్దేశంతో నాణ్యతను విస్మరించి, క్షేత్రస్థాయిలో పూర్తి కాకముందే ఆన్లైన్లో 'కంప్లీట్'గా నమోదు చేయవద్దని హెచ్చరించారు. క్షేత్రస్థాయి నివేదికలు, ఆన్లైన్ డేటా మధ్య ఎలాంటి వ్యత్యాసాలు ఉండకూడదని స్పష్టం చేశారు. పెండింగ్ పనుల పరంగా రుద్రవరం మండలం 52 పనులతో మొదటి స్థానంలో ఉండగా, డోన్ మండలంలో 46, కొలిమిగుండ్ల మండలంలో 43 పనులు పెండింగ్లో ఉన్నాయని తెలిపారు. ఆత్మకూరు మండలంలో 37, సిరివెళ్లలో 28, బేతంచెర్లలో 24, ఔకులో 27, జూపాడు బంగ్లాలో 15, ఆళ్లగడ్డలో 32, బండి ఆత్మకూరులో 19, నందికొట్కూరులో 13, కోయిలకుంట్లలో 14, మహానందిలో 10, కొత్తపల్లిలో 9, ఉయ్యాలవాడలో 14, చాగలమర్రిలో 10, నంద్యాల రూరల్లో 18, గోస్పాడులో 15, పాణ్యంలో 26, మిత్తూరులో 5, గడివేములలో 7, ప్యాపిలిలో 18, బనగానపల్లెలో 18, దొర్నిపాడులో 5, వెలుగోడులో 7, పగిడ్యాలలో 2, సంజామలలో 7, పాములపాడులో 1 చొప్పున పనులు పెండింగులో ఉన్నందున సంబంధిత అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. జలధార కార్యక్రమానికి సంబంధించిన సక్సెస్ స్టోరీలను రూపొందించే సమయంలో కేవలం పనుల వివరాలు మాత్రమే కాకుండా, వాటి వల్ల సాధించిన స్పష్టమైన ఫలితాలను కూడా పొందుపరచాలన్నారు. ముఖ్యంగా చెరువుల అభివృద్ధి ద్వారా ఆయకట్టు స్థిరీకరణ లేదా విస్తరణ ఎంత మేరకు జరిగిందో వివరించాలన్నారు. అలాగే చెరువుల సామర్థ్యం పెరగడం వల్ల భూగర్భ జలమట్టంలో వచ్చిన మెరుగుదల, రైతులకు కలిగిన ప్రయోజనాలను నమోదు చేయాలని సూచించారు. పూడికతీత, మరమ్మతులు, స్లూయిస్ లీకేజీల నివారణ వంటి చర్యల ద్వారా నీటి నిల్వ సామర్థ్యం ఎంత పెరిగిందో స్పష్టంగా పేర్కొనాలన్నారు.

## రూ.27.25కోట్లు విలువ గల ఋణాలు మంజూరు

**ఏపీజీబీ ఆర్ఎం సుధాకర్ మేడ**




**నంద్యాల, జూన్ 22, (రిపబ్లిక్ న్యూస్):** ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్, నంద్యాల ప్రాంతీయ కార్యాలయం ఆధ్వర్యంలో సోమవారం క్రెడిట్ అవుట్ రీచ్ ప్రోగ్రామ్ ద్వారా ఋణ విస్తరణ కార్యక్రమం, ఖాతాదారులతో ముఖాముకి సమావేశం నిర్వహించి వారి నుంచి సలహాలు సూచనలు తీసుకొవడం జరిగింది. ఈ కార్యక్రమం లో భాగంగా, నంద్యాల రీజినల్ ఆఫీస్ ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్ చైర్మన్ ప్రమోద్ కుమార్ రెడ్డి చే రూ.27.25 కోట్లు విలువ గల వివిధ రకాల (పొదుపు గ్రూపులు- 23.00 కోట్ల, హౌసింగ్, వెహికల్ ఏం.ఎస్.ఏం.ఈ 4.25కోట్ల.) ఋణాలు మంజూరు చేయటం జరిగింది. కావున ఈ సంధర్భంగా చైర్మన్ ప్రమోద్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ మా బ్యాంక్ ద్వారా గృహ, వాహన, వ్యక్తిగత, విద్య, ఆస్తి తనఖా ఋణాలు అతి తక్కువ వడ్డీతో త్వరితగతిన ఋణాలు మంజూరు చేయటం జరుగుతుందని తెలిపారు. మా బ్యాంక్ పూర్తి ప్రభుత్వ బ్యాంక్ అని, ఈ బ్యాంక్ డిపాజిట్ల పై అన్నీ ప్రభుత్వ బ్యాంక్ ల కంటే అధిక వడ్డీ ఇస్తున్నదని, అత్యధిక భద్రత కలదని తెలియచేసినారు. కావున ఈ అవకాశాన్ని ఆంధ్ర ప్రదేశ్ గ్రామీణ బ్యాంక్ ఖాతాదార్లు, ప్రతి ఒక్క వినియోగదారుడు సద్వినియోగం చేసుకోవాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ మేనేజర్ స్ఫూర్తి కిరణ్, అమిత్ కుమార్, శేష సాయి కిరణ్, నాగేంద్ర, క్రెడిట్ ప్రాసెసింగ్ సీనియర్ మేనేజర్లు, రమణయ్య, చంద్రశేఖర రావు, బ్రాంచ్ మేనేజర్లు, రీజినల్ ఆఫీస్ సిబ్బంది, ఖాతాదారులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కాంట్రాక్టర్ రంగయ్యపై దాడి ఘటనను ఖండించిన ఎస్.వి. మోహన్ రెడ్డి

**బాధితుడిని పరామర్శించి వివరాలు తెలుసుకున్న వైఎస్సార్సీపీ జిల్లా అధ్యక్షుడు**



**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ జూన్ 22)** కర్నూలులో మున్సిపల్ కాంట్రాక్టర్ రంగయ్యపై జరిగిన దాడి ఘటనను తెలుసుకున్న వైఎస్సార్సీపీ కర్నూలు అసెంబ్లీ ఇంచార్జ్, జిల్లా అధ్యక్షుడు ఎస్.వి. మోహన్ రెడ్డి వెంటనే బాధితుడిని పరామర్శించి సంఘటనకు సంబంధించిన వివరాలు అడిగి తెలుసుకున్నారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, దాడికి గురైన రంగయ్యకు న్యాయం జరగాలని, ఘటనకు బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేసినప్పటికీ ఇప్పటి వరకు కేసు నమోదు కాకపోవడం ఆందోళన కలిగించే విషయమన్నారు. రాష్ట్రంలో అధికార పార్టీ నాయకుల అహంకార ధోరణి రోజురోజుకు పెరుగుతోందని, కొందరు నాయకులు అధికార అండదండలతో చట్టాన్ని చేతుల్లోకి తీసుకుంటున్నారని విమర్శించారు. ఇలాంటి ఘటనల వల్ల సాధారణ ప్రజలు, కాంట్రాక్టర్లు, వ్యాపారులు భయభ్రాంతులకు గురయ్యే పరిస్థితి ఏర్పడిందన్నారు. దాడికి పాల్పడిన వారిపై వెంటనే కేసు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, ప్రజాస్వామ్య వ్యవస్థలో దౌర్జన్యాలకు, రాజకీయ కక్షసాధింపులకు తావు ఉండకూడదని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

printed and published by B.Nagendra on behalf of m/s bojja publications # 14-73, Nelliveedhi, Nandyal District, Nadyal printed at Shop No:26, Sri Nidhi Tiffen Centere Opp, Srinivasa Complex, Nandyal (Dist) AP. pin-code - 518501. EDITOR: BOJJANAGENDRA, RNI No: RNI No:/2023/87888 Phone No: +91 99488 14188, Email id: prajarepublic144@gmail.com